## మణిపూర్ గవర్నర్‌గా అజయ్ కుమార్ భల్లా ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ: కేంద్ర హెూంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా.. ఇవాళ మణిపూర్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య స్థానంలో గవర్నర్‌గా భల్లా బాధ్యతలు చేపట్టనున్నారు. జూలై 2023 నుంచి లక్ష్మణ్ ప్రసాద్.. ఇంచార్జ్ గవర్నర్‌గా చేసిన విషయం తెలిసిందే.1984 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన భల్లాది.. అస్సాం %-% మేఘాలయా క్యాడర్. ఆగస్టు 2024 వరకు అయిదేళ్ల పాటు ఆయన కేంద్ర హెూంశాఖ కార్యదర్శిగా చేశారు. వాస్తవానికి భల్లాది పంజాబ్‌లోని జలంధర్. అయితే మణిపూర్ గవర్నర్‌గా ఆయన్ను నియమించడం ఆసక్తిగా మారింది. 2023 మే నుంచి మణిపూర్ వర్గ హింసతో రగిలిపోతున్న విషయం తెలిసిందే.మణిపూర్ గవర్నర్‌గా భల్లాను నియమిస్తూ డిసెంబర్ 24వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. గురువారం ఇంఫాల్‌లో భల్లాకు అరుదైన గౌరవం దక్కింది. మణిపూర్ డీజీపీ రాజీవ్ సింగ్ నేతృత్వంలోని బృందం ఆయనకు స్వాగతం పలికింది.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :270 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 04-01-2025 | పేజీలు:4 వెల: 2.00


## రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యం



సంగారెడ్డి,జనవరి 3: కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని తెలిపారు. కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా- ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్రని, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఈ ఆధునిక దేవాలయాలైన ఐఐటీలకి అంకురార్పణ చేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడుతామని, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను మారుస్తామని ఆయన చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సంగారెడ్డికి ఐఐటీ వచ్చిందని భట్టి గుర్తు చేశారు. వైఎస్ రాజకీయ నేతే కాదు.. విజన్ ఉన్న గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు.

## జేసీ వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయి

అమరావతి,తాడిపత్రిలో జరిగిన నూతన సంవత్సర వేడుకలు రాజకీయ రచ్చగా మారాయి. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు మాత్రమే అంటూ నిర్వహించిన వేడుకలపై బీజేపీకి చెందిన యామిని శర్మ, మాధవీ లతలు చేసిన వ్యాఖ్యలు అగ్గిరాజేశాయి.ఈ ఇద్దరు మహిళా నాయకులపై జేసీ వర్గీయులు విరుచుకుపడ్డారు.

నియోజకవర్గ ప్రజలను కించపరిచే విధంగా మాట్లాడారంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో టీడీపీ కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. ఈ సమయంలో జేసీ ట్రావెల్స్‌కు సంబంధించి బస్సు దగ్ధం కావడంపై బీజేపీని ఉద్దేశించి జేసీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది.మాధవీ లతను ప్రాస్టిట్యూట్ అంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు బీజేపీ నేతలు మాధవీ లతని ఎందుకు పెట్టుకున్నారో తెలియదు, ఆమె పెద్ద వేస్ట్ అంటూ ఫైర్ అయ్యారు. ఈ వ్యాఖ్యలపై అనంతపురం జిల్లా బీజేపీ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు స్పందించారు. బీజేపీ నాయకురాలు మాధవీల తపై జేసీ మాట్లాడిన వ్యాఖ్యలు చాల జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు. 'అధికార పార్టీలో ఉండి ఏం మాట్లాడుతున్నారో జేసీ ప్రభాకర్ రెడ్డి గ్రహించుకోవాలి. మీ వయసు పెద్దది,



అలాగే మీ ప్రవర్తన ఉండాలి. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే విధంగా మీ ప్రవర్తన ఉంది. జేసీ వ్యాఖ్యల్ని బీజేపీ ఖండిస్తోంది. ఇలాంటి వ్యాఖ్యలకు ఎవరూ భయపడరూ. బస్సుల దహనం లాంటి కార్యక్రమాన్ని బీజేపీ ఎప్పుడు ప్రోత్సహించదు. మీ వ్యాఖలను వెనక్కి తీసుకుంటే గౌరవంగా ప్రదంగా ఉంటుంది' అని సందిరెడ్డి ఫైర్ అయ్యారు.

## భూ పరిహారం విషయంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ, భూ పరిహారం విషయంలో జాప్యంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం ప్రత్యేక అధికారాలను ఉపయోగించి, ప్రభుత్వం సేకరించిన భూమికి పరిహారం చెల్లించడంలో సుదీర్ఘ జాప్యం జరిగితే, ఆ భూమి యజమాని ప్రస్తుత మొత్తానికి అర్హులు అని నిన్న కోర్టు తీర్పు చెప్పింది.దేశంలోని అతిపెద్ద న్యాయస్థానం ఇచ్చిన ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా అనేక మంది రైతులకు, ఇతర ప్రజలకు చాలా ఉపశమనం కలిగిస్తుంది. ఇప్పుడు వారికి తగిన పరిహారం అందుతుంది. బెంగళూరు-మైసూర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కారిడార్ ప్రాజెక్ట్ నిర్మాణానికి వేల ఎకరాల భూమిని సేకరించేందుకు 2003లో నోటిఫికేషన్ జారీ చేసిన కర్ణాటక ఇండస్ట్రియల్ ఏరియా డెవలప్‌మెంట్ బోర్డుపై కోర్టులో పిటిషన్ దాఖలైంది.

2003 సంవత్సరానికి 2019లో పరిహారం

నోటిఫికేషన్ తర్వాత భూమిలో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకున్నా యజమానులకు పరిహారం ఇవ్వడానికి ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. దీంతో 2019లో పరిహారం చెల్లించేందుకు భూసేకరణ అధికారి కోర్టు ధిక్కరణ కేసును ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే 2003లో ఉన్న ధరల ఆధారంగా పరిహారం ఇచ్చారు. 2019 ప్రకారం భూమి విలువను లెక్కించాలని తీర్పునిస్తూ జస్టిస్ బిఆర్ గవాయ్, కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం.. 2003 నాటి భూమి ధరను ఉపయోగించి చెల్లింపులు చేయడం న్యాయాన్ని అపహాస్యం చేయడమేనని పేర్కొంది.

కర్ణాటక రైతులకు సంబంధించిన కేసు

దాదాపు 22 ఏళ్లుగా భూముల యజమానులకు న్యాయబద్ధమైన బకాయిలు లేకుండా చేశారని, ఇప్పుడు 2003 ప్రకారం మార్కెట్ విలువను లెక్కిస్తే భారీ నష్టం వాటిల్లుతుందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. అందువల్ల, భూసేకరణ



కేసుల్లో పరిహారం పంపిణీ చేయడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. 2019లో అప్పటి భూసేకరణ అధికారి 2003లో ఉన్న ధరల ఆధారంగా పరిహారం ఇవ్వగా, భూ యజమానులు దానిని వ్యతిరేకించారు. ఈ కేసు కర్ణాటక హైకోర్టుకు చేరింది. అయితే అక్కడ సింగిల్ జడ్జి ముందు సవాలు కోల్పోయింది. ఈ ఉత్తర్వులపై ఆయన అప్పీలు చేసుకోగా, డివిజన్ బెంచ్ ఆయనకు వ్యతిరేకంగా తీర్పునిచ్చింది.హైకోర్టు సింగిల్ జడ్జి , డివిజన్ బెంచ్, ఏకకాలిక తీర్పులను పక్కనపెట్టి ఇప్పటి వరకు పరిహారం చెల్లించనందుకు కర్ణాటక ప్రభుత్వం, %ఖ×ూణదీ% మాత్రమే బాధ్యత వహిస్తూ సుప్రీంకోర్టు బెంచ్ అప్పీలుదారుల భూమి మార్కెట్ విలువను నిర్ణయించే తేదీని మార్చాలని ఆదేశించింది. 2003 నాటి మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వడానికి అనుమతిస్తే, అది న్యాయాన్ని అపహాస్యం చేయడమే కాకుండా ఆర్టికల్ 300ఎ ప్రకారం రాజ్యాంగ నిబంధనలను అపహాస్యం చేయడమేనని జస్టిస్ గవాయ్ అన్నారు. 2019 ఏప్రిల్ 22 నాటికి సేకరించిన భూమి మార్కెట్ విలువను లెక్కించాలని భూసేకరణ అధికారిని ధర్మాసనం ఆదేశించింది.

## ఫార్ములా ఈ కారు రేస్ బాగా బిగుసుకుంటుందా?



హైదరాబాద్,మాజీ మంత్రి కేటీఆర్ అరెస్టు అయ్యేందుకు అవకాశం ఉందని భావిస్తున్న ఫార్ములా ఈ -కారు రేసింగ్ కు సంబంధించి ఇప్పటివరకు వెలుగు చూసిన వాదనకు భిన్నమైన వాదన ఒకటి తెర మీదకు వచ్చింది. ఇప్పటికే ఈ కేసులో విషయం ఏమీ లేదని.. అంతా తూచ్ అనేలా అవుతుందన్నట్లుగా చాలా తేలిగ్గా తీసి పారేస్తున్నారు కేటీఆర్. అయితే.. ఈ వ్యవహారం లోతుల్లోకి వెళితే.. కొత్త విషయాలు వెలుగు చూడటమే కాదు.. మాజీ మంత్రి కేటీఆర్ కు ఇబ్బందులు ఎక్కువ అయ్యేందుకు బోలెడన్ని అవకాశాలు ఉన్నట్లుగా కనిపిస్తోంది. తాజాగా వెలుగులోకి వచ్చిన కొత్త వాదనలోని అంశాల్ని చూస్తే..

- సివిల్ పనులు నిర్వహణే చేయాల్సిన ప్రభుత్వం అంతకు మించి అన్నట్లు ఎందుకు వెళ్లింది?
- ఎఫ్ఈవోకు చెల్లింపులు చేయాల్సిన స్పాన్సరర్.. పక్కకు తప్పుకోవటం ఏమిటి?
- చెల్లింపులతో సంబంధం లేకున్నా.. ఆ బాధ్యతను కేసీఆర్ సర్కారుకు ఎందుకు తలకెత్తుకుంది?
- ఈ రేసుతో సంబంధం లేని హెచ్ఎండీఏ రూ.46 కోట్లను ఎందుకు చెల్లింపులు జరిపినట్లు?
- ఆర్థిక శాఖ.. మంత్రివర్గం ఆమోదం లేకుండానే డాలర్లతో చెల్లింపులు ఎందుకు చేసినట్లు?
- రేసింగ్ ఒప్పందానికి నాలుగు నెలల ముందే పుట్టిన కంపెనీతో ఒప్పందం ఏంటి?
- గ్రీన్ కో డైరెక్టర్ల ప్రమోటర్లు.. పెయిడప్ క్యాపిటల్ రూ.2 లక్షలే కావటం ఏమిటి?
- ఎగ్జిబిషన్ ప్రచారానికి సంబంధించి ఏ మాత్రం అనుభం లేని వ్యక్తితో ఒప్పందం ఎందుకు చేసుకున్నట్లు?

ఇలాంటి బోలెడెన్ని ప్రశ్నలు ఇప్పుడు తెర మీదకు వస్తున్నాయి. ఫార్ములా ఈ కారు రేసును హైదరాబాద్ లో నాలుగు విడతల్లో నిర్వహించటానికి పురపాలక శాఖ (అప్పట్లో మంత్రిగా ఉన్న కేటీఆర్ చేతుల్లోనే ఈ శాఖ ఉంది).. ఫార్ములా ఈ ఆర్గనైజేషన్ లు ఒప్పందం కుదుర్చుకున్నాయి. డీల్ ప్రకారం చూస్తే.. పురపాలక శాఖ పాత్ర చాలా పరిమితం. రేస్ ట్రాక్ నిర్మించటం.. ఇతర సివిల్ పనులు మాత్రమే పురపాలక వాఖ పని.రేస్ ను నిర్వహించాల్సింది ఫార్ములా ఈ ఆర్గనైజేషన్. ఈ వ్యవహారంలో తాను ప్రమోటర్ గా ఉంటానని.. అందుకు అయ్యే ఖర్చును తాను భరిస్తానంటూ ఏస్ నెక్ట్స్ జెన్ అనే సంస్థ ముందుకు వచ్చింది. రేస్ కమర్షియల్ యాక్టివిటీ మొత్తం తానే చూసుకుంటానని చెప్పింది. దీంతో.. ఈ మూడు పార్టీల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ప్రమోటర్ తప్పుకుంటే.. ఆ బాధ్యత ప్రభుత్వానిదని.. ఎఫ్ఈవోకు చెల్లించాల్సిన డబ్బులను ప్రభుత్వమే చెల్లించాలన్న నిబంధన ఎక్కడా లేదు.అయితే.. రెండో విడత రేస్ నిర్వహణ వేళ స్పాన్సరర్ (ఏస్ నెక్ట్స్ జెన్) తప్పుకుంది. దీంతో.. ప్రభుత్వం స్పాన్సరర్ పాత్రలోకి వెళ్లటమే ఈ కేసు మొత్తంలో కీలకంగా చెబుతున్నారు. ప్రస్తుతం ఏసీబీ ఫోకస్ కూడా ఈ అంశం మీదే ఉంది. తనకు సంబంధం లేని స్పాన్సరర్ గా ప్రభుత్వం ఎందుకు మారింది? అసలు ఈ కంపెనీ బ్యాక్ గ్రౌండ్ ఏమిటి? అన్నది చూస్తే.. కేవలం రూ.2 లక్షల మూలధనంతో కంపెనీ ఏర్పాటైంది. ఇక్కడే మరో ఆసక్తికర అంశం బయటకు వచ్చింది. ఈ డీల్ కుదుర్చుకోవటానికి నాలుగు నెలల ముందే ఈ కంపెనీని ఏర్పాటు చేవారు. అది కూడా గ్రీన్ కోలో డైరెక్టర్లుగా ఉన్న వ్యక్తులు వ్యక్తిగత హెూదాలో ఈ కంపెనీని ఏర్పాటు చేశారు.కంపెనీ డైరెక్టర్లుగా అనిల్ కుమార్ చలమలశెట్టి, మహేశ్ కొల్లి ఉన్నారు. వీరిద్దరూ దేశంలోనే అతి పెద్ద ఎనర్జీ సంస్థ అయిన గ్రీన్ కోలో డైరెక్టర్లుగా ఉన్నారు. నిజానికి గ్రీన్ కో సంస్థకు.. నెక్ట్స్ జెన్ కు.. ఫార్ములా ఈ కారు రేస్ నిర్వహణకు ఎలాంటి సంబంధం లేదు. తమకు తెలియని స్పోర్టింగ్.. రిక్రియేషన్ కంపెనీని అనిల్.. మహేశ్ లు ఎందుకు స్టార్ట్ చేశారు? కేవలం స్పాన్సరర్ అవతారం ఎత్తటానికే కంపెనీని ఏర్పాటు చేశారా? తెర వెనుకేం జరిగింది? లాంటివి ఇప్పుడు సమాధానాలు రావాల్సిన ప్రశ్నలు.ఇక.. కేటీఆర్ పాత్రకు వస్తే.. పదో సెషన్ నిర్వహణకు ఎఫ్ఈవోకు 90 లక్షల పౌండ్లు చెల్లించటానికి అనుమతి కోరుతూ వచ్చిన ఫైల్ మీద కేటీఆర్ సంతకం చేశారు. దీంతో స్పాన్సరర్ బాధ్యతను కూడా పురపాలక శాఖ తలకెత్తుకుంది. ఇందుకు ఎఫ్ఈవోకు పన్నులతో కలిపి రూ.56 కోట్లు చెల్లించారు. ఇక్కడే మరో రెండు అంశాల్ని ప్రస్తావిస్తున్నారు. చెల్లింపులకు సంబంధించి మంత్రివర్గ ఆమోదంతో పాటు.. పురపాలక శాఖ చెల్లింపులు జరపాలి. కానీ.. దాంతో సంబంధం లేని హెచ్ఎండీఏ ఖాతా నుంచి ఎందుకు చెల్లింపులు జరిపారు? అన్నది మరో ప్రశ్న. అంతేకాదు.. డాలర్లలో ఒక విదేశీ సంస్థకు చెల్లింపులు చేస్తే.. అందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి అనుమతులు తీసుకోవాలి. కానీ.. అలాంటి అనుమతులు తీసుకోకపోవటం మరో అంశంగా చెబుతున్నారు.

## టీజీ జెన్‌కోలో ఏం జరగుతుంది..?




హైదరాబాద్: టీజీ జెన్‌కోలో కొలువుల భర్తికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయింది నాలుగు నెలలు గడుస్తున్నా.. ఇప్పటికి ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో జెన్‌కో రాతపరీక్షలో ఉత్తీర్ణత సాధించి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులంతా.. నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిన్న జెన్‌కో కార్యాలయం వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జెన్‌కో అభ్యర్థుల ఆందోళనలపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు.టీజీ జెన్‌కోలో ఏం జరగుతుంది..? అపాయింట్‌మెంట్ లెటర్స్ ఎందుకివ్వడం లేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. జెన్‌కోలో ఏఈ, కెమిస్ట్ పరీక్ష రాసి, ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు ఎంతకాలం ఎదురుచూపులు చూడాలని ఆర్ఎస్పీ నిలదీశారు.టీచర్లు, స్టాఫ్ నర్సులు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, గ్రూప్ 4 అభ్యర్థులందరికీ నియామక పత్రాలు ఇచ్చారు, వీరికి మాత్రమే ఎందుకు ఇవ్వడం లేదు? అని అడిగారు. సీఎండీ, ఇతర అధికారులేమో ప్రభుత్వం ఇవ్వాలి.. మా చేతిలో ఏం లేదంటారు.. సంబంధిత మంత్రి గారేమో నాలుగు సార్లు కలిసినా పట్టించుకోరు. పరీక్ష నిర్వహిస్తారు.. ఫలితాలు విడుదల చేస్తారు.. వెరిఫికేషన్ చేస్తారు.. ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుంటారు.. ఆఖరికి బ్యాండ్ పేపర్ కూడా రాయించుకొని రోడ్ల మీద వదిలేస్తారా..? వాళ్లు ఏం పాపం చేసింద్రు..? వీళ్లు తెలంగాణ ప్రాంతీయులు కాదా..? లేదంటే వీళ్లు కూడా నాలుగువేల మంది సర్వ శిక్ష అభియాన్ టీచర్ల మాదిరిగా, రోడ్ల మీద టెంట్లు వేసుకొని ధర్నాలు చేయాలా? ఆలస్యం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి? ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే??? ఇట్లనే ఉంటే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పారదోలడం ఖాయం అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

## మహిళలు ఇంటికే పరిమితం కాదని నిరూపించిన సావిత్రీ బాయి పూలే

హైదరాబాద్: దేశంలో మొదటి సారి సావిత్రీ బాయి పూలే జయంతిని అధికారికంగా చేస్తామని మంత్రి సీతక్క (మంత్రి సీతక్క) అన్నారు. సామాన్య మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెప్పారు. స్త్రీలకు చదువు అవసరం లేదనే మూఢనమ్మకాల నుంచి ఇప్పుడిప్పుడే బయటపడ్డామని చెప్పారు. మహిళలు ఇంటికే పరిమితం కాదని సావిత్రీ బాయి పూలే నిరూపించా రని. చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి సావిత్రీ బాయి పూలే అన్నారు. ఆదివాసీ బిడ్డ రాష్ట్రపతిగా ఉన్నారని అన్నారు.భార్యాభర్తలు రో జంతా పనిచేసినా.. సాయంత్రం భార్య మాత్రమే ఇంట్లో పని ఎందుకు చేశారని ప్రశ్నించారు. భార్యాభర్తలు ఇద్దరూ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు లోన్‌బీమా అమలు చేస్తున్నామని చెప్పారు. 17 రకాల వ్యాపారాలతో మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామని. నాణ్యత, మంచి రుచితో ఆరోగ్యకరమైన చేపల వంటకాలు తయారుచేయాలని సూచించారు. ఫిష్‌ఫుడ్‌కు మంచి బ్రాండ్ క్రియేట్ కావాలని, 100 శాతం సక్సెస్ రేట్ కావాలి. అమ్మ చేతి వంటకు మారుపేరుగా ఇందిరా మహిళా క్యాంటీన్లు ఉండాలని అన్నారు. సంచార చేపల విక్రయ



వాహనాల్లో వ్యాపారాలు విజయవంతం కావాలన్నారు. మండల కేంద్రం వరకు ఈ వ్యాపారం వెల్లాలని ఆకాంక్షించారు.అంతకు సావిత్రీబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం ముందు నిర్వహిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి సీతక్క ట్వీట్ చేశారు.

## పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి..

హైదరాబాద్ : తెలంగాణ భవన్‌లో సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవల్ని స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, తుల ఉమతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.మహిళా విద్య కోసం సావిత్రి బాయి ఎంతో కృషి చేశారు. నిర్బంధాల మధ్య మహిళలకు ఎన్నో విద్యలు అందించాలని సావిత్రి బాయి తపించి సొంత వనరులతో విద్యాలయాలు స్థాపించారు. ఆధునిక భారత తొలి మహిళా టీచర్‌గా అవతరించారు. పూలే దంపతుల స్ఫూర్తితో కేసీఆర్ రాష్ట్రంలో వందలాది గురుకులాలను స్థాపించారు. ప్రతికూలతలను ఎదురించి బడుగు బలహీన వర్గాలకు విద్య నందించిన పూలే దంపతులను ఆదర్శంగా తీసుకుని వారి స్ఫూర్తితో పని చేయాలి. పూలే దంపతులకు భారతరత్న ఇచ్చి గౌరవించాలి. అదే వారికిచ్చే సముచిత గౌరవం. దేశం అన్ని రంగాల్లో బాగుపడాలంటే చదువే ముఖ్యమైన ఆయుధం.- ఎమ్మెల్సీ మధుసూదనాచారి

దేశంలో అట్టడుగు వర్గాలకు విద్యావకాశాలకు నాంది పలికింది పూలే దంపతులే. రిజర్వేషన్ల కోసం, సామాజిక న్యాయం కోసం, మహిళలకు విద్యావకాశాల కోసం విశేషంగా కృషి చేశారు. తొలి మహిళా టీచర్‌గా బాలికల విద్యాభివృద్ధి కోసం సావిత్రి బాయి ఎంతో కృషి చేశారు. కేంద్రంలో ఓబీసీ



మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. బీసీ గణన దేశవ్యాప్తంగా చేపట్టాలి. రాష్ట్రంలో బీసీలకు నా లుగు మంత్రి పదవులు ఇవ్వాలి.- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మా లాంటి మహిళలు రాజకీయాల్లో రాణిస్తున్నామంటే సావిత్రి బాయి స్ఫూర్తే కారణం. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడిన యోధురాలు సావిత్రి బాయి. కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి.

-తుల ఉమ

సావిత్రి బాయి పూలే జీవితం అందరికీ ఆదర్శ ప్రాయం. బీసీలకు విద్యనం దించడంలో సావిత్రి బాయి పాత్ర ఎనలేనిది. విద్యతోనే ఏదైనా సాధ్యమని సావిత్రి బాయి ఆచరణలో నిరూపించారు.- దేవీప్రసాద్

## సంపాదకీయం

శనివారం 04-01-2025

### అన్నదాతలను వంచిస్తున్న ప్రభుత్వాలు !

వ్యవసాయ సంక్షోభాన్ని అధ్యయనం చేసి, అన్నదాతలను గట్టెక్కించే ప్రయత్నాలు ఏవీ ముందుకు రావడం లేదు. హామీలన్నీ అటకెక్కుతున్నాయి. ఎన్నికల ముందు అన్ని పార్టీలు అన్నదాతల గురించి, వారి సమస్యల గురించి చర్చిస్తారు. అందమైన అబద్దాలను ఇంపుగా చెబుతారు. గద్దెనెక్కాక యధావిధిగా మర్చిపోతున్నారు. అందుకే దేశంలో వ్యవసాయరంగం లాభసాటిగా లేకుండా పోతోంది. రైతులకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. మద్దతు ధరల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. దగాపడుతున్న అన్నదాతను ఆదుకునే ప్రయత్నాలు కేవలం కంటితుడుపు చర్యగానే ఉన్నాయి. సకాలంలో ఎరువుల అందవు. విత్తనాల కొరత యధావిధిగా ఉండనే ఉంటుంది. ఎరువులు, నకిలీ విత్తనాలు, మార్కెట్లో మోసాలను కట్టుబని మనకు అన్నం పెడుతున్న రైతన్న విషయంలో ఏ ప్రభుత్వం అయినా న్యాయం చేయడం లేదు. నిలదీస్తే వారిని నిలువరిస్తున్నారు. దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలను పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాయం ఒక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లకు గురి చేస్తోంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేంద్రప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం. ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలు కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతు న్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధరను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి తీసుకోవాలని లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది. అలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బ్జడెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళు చేసివుంటే– కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి. భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయ రంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి. వీటి విషయంలో ఖచ్చితమైన నిబంధనలు రావాలి. అప్పనంగా రైతుల న ఉంచి భూములను లాక్కోవడం, వారికి అరకొరగా విదిల్చడం చేస్తున్నారు. మద్దతు ధరలు, ఎరువుల విధానం, మార్కెట్ల బలోపేతం వంటివన్నీ సక్రమంగా జరగాలి. భూములను అప్పనంగా గుంజుకునే విధానం పోవాలి. లాఠీఛార్జీలు చేయడం, వారిని రోడ్డెక్కించే బరితెగింపు పనులు ఇకముందు సాగకుండా చూడాలి. పారిశ్రామిక వేత్తలకు భూములు కావాలంటే బహిరంగ వేలంలో కొనుగోలు చేసుకునేలా కఠిన చట్టాలు తీసుకుని రావాలి. ఇలా చేస్తే తప్ప అన్నదాత మనుగడ సాగదు.

# మణిపూర్ చల్లారుతుందా?

ఇరవై నెలల నుంచి మహోగ్రంగా మండుతున్న మణిపూర్‌లో తొలిసారి ఒక చల్లని సాంత్వన వాక్యం వినబడింది. రాష్ట్రంలో ఇంతవరకూ జరిగిన హింసాకాండకు క్షమాపణ కోరుతున్నానని నూతన సంవత్సర ఆగమనవేళ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ ప్రకటించారు. అనుకోనిది చోటు చేసుకున్నప్పుడు క్షమాపణ కోరటంవల్ల వెంటనే అంతా చక్కబడుతుందని అనుకోనవసరం లేదు. కానీ నేరగాళ్లపై చర్య తీసుకుంటారన్న విశ్వాసం కలిగినప్పుడు బాధిత పక్షంలో ప్రతీకార వాంఛ సన్నగిల్లుతుంది. వారిని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలనుకునేవారి ఆటలు సాగవు. కానీ ఇన్నాళ్లుగా మణిపూర్‌లో జరిగింది వేరు. 2023 మే నెలలో ఘర్షణలు రాజుకున్నప్పుడు బీరేన్ సింగ్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రెండు ప్రధాన తెగలు మొయితీ%–%కుకీలు ఘర్షణ పడుతున్నారన్న సంగతిని గుర్తించటానికే నిరాకరించారు. 'ఇదంతా కుకీ ఉగ్రవాదులకూ, భద్రతా దళాలకూ సాగు తున్న ఘర్షణ' అంటూ భాష్యం చెప్పారు. మొయితీకి చెందిన నేతగా కుకీల తీరుపై ఎలాంటి అభి ప్రాయాలైనా, అభ్యంతరాలైనా ఆయనకు ఉండొచ్చు. కానీ సీఎం హోదాలో అలా మాట్లాడరాదన్న సంగతిని బీరేన్ గ్రహించలేకపోయారు. ఆ వెంటనే రక్షణ దళాల చీఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ ముఖ్యమంత్రి ప్రకటనను తోసిపుచ్చారు. అవి స్పష్టంగా తెగల ఘర్షణలేనని చెప్పారు. మణిపూర్ హింసకు ఇంతవరకూ 260 మంది బలి కాగా, 60,000 మంది ఇప్పటికీ రక్షణ శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. రాష్ట్రం రెండు తెగలమధ్యా చీలిపోయింది. ఒకరి ప్రాంతాల్లోకి మరొకరు వెళ్లే పరిస్థితి లేదు. రెండు రోజుల క్రితం కేంద్ర హోంశాఖ విడుదల చేసిన నివేదిక గమనిస్తే మణిపూర్ ఎంత అధ్వాన్నంగా ఉన్నదో తెలుస్తుంది. అక్కడ మొయితీ, కుకీ, జోమీ తెగల పరస్పర ఘర్షణలవల్ల హింసాకాండ రాజుకుందనీ, మిలిటెంట్ల ప్రాబల్యం పెరిగిందనీ నివేదిక సారాంశం. మొత్తంగా ఈశాన్య ప్రాంతంలో అశాంతికి 77 శాతం మణిపూర్ పరిణామాలే కారణమని తెలిపింది. మొయితీ తెగను కూడా ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ మణిపూర్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ సమస్యకు మూల కారణం. 2023 మే 3న ఆ తీర్పును వ్యతిరేకిస్తూ మణిపూర్‌లోని ఆల్ ట్రైబల్స్ స్టూడెంట్స్ యూని యన్ నిర్వహించిన ర్యాలీపై మొయితీల దాడి, దానికి ప్రతిగా కుకీలు రెచ్చిపోవటం పరిస్థితిని దిగజార్చింది. చివరకు మహిళలపై గుంపులు దాడిచేసి వారిని వివస్త్రలను చేయటం, నగ్నంగా ఊరే గించి అత్యాచారాలకు తెగబడటం యథేచ్ఛగా సాగాయి. ఇక గృహదహనాలు, ఇతర ఆస్తుల ధ్వంసం వంటివి సరేసరి. పోలీస్ స్టేషన్లపై, సాయుధ రిజర్వ్ బెటాలియన్ స్థావరాలపై దాడులకు దిగి వేలాది తుపాకులు, రాకెట్ లాంచర్లు, లక్షల తూటాలు అపహరించారు. వేలాదిమంది కొంపా గోడూ వదిలి చెట్టుకొకరు పుట్టకొకరయ్యారు. ఆఖరికి ఇవి మత ఘర్షణలుగా కూడా పరిణమించాయి. వాస్తవానికి ఒక తెగవారంతా ఒకే మతంవారని చెప్పటానికి వీల్లేదు. అయితే కుకీల్లో అత్య ధికులు క్రైస్తవులుకాగా, హిందువులు కూడా ఉంటారు. మొయితీల్లో కూడా క్రైస్తవ మతాన్ని అనుస రించేవారున్నా వారి సంఖ్య తక్కువ. అత్యధికులు హిందువులు.



ఈ పరస్పర వైషమ్యాల పర్యవ సానంగా చర్చిలను ధ్వంసం చేసిన ఉదంతాలు చాలానే ఉన్నాయి. నూతన సంవత్సర వేళ రాష్ట్రపతి ద్రౌపది ముర్మకూ, ప్రధాని నరేంద్ర మోదీకీ సమర్పించిన వినతిపత్రంలో 2023 నుంచి ఇంత వరకూ మణిపూర్‌లో 360 చర్చిలను ధ్వంసం చేశారని 400 మంది సీనియర్ క్రిస్టియన్ నాయకులు తెలియజేశారు. క్రైస్తవులపై దాడులు జరిగిన ఉదంతాలు 720 ఉన్నాయని వారంటున్నారు.ఘర్షణలు అడపా దడపా ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. అపహరించిన ఆయుధాలు అప్ప గించమని పోలీసులు చేసిన వినతి పెద్దగా పనిచేయలేదు. ఇప్పటికీ మొయితీ, కుకీ తెగలవద్ద కుప్ప లుగా ఆయుధాలున్నాయి. ఇందులో అపహరించిన వాటితోపాటు పొరుగునున్న మయన్మార్‌నుంచి వచ్చిపడుతున్న ఆయుధాలున్నాయని పోలీసులు చెబుతున్నారు. మణిపూర్‌తో పాటు ఇతర ఈశాన్య రాష్ట్రాలు ఎంతో వైవిధ్యభరితమైనవి. అక్కడ 400కు పైగా తెగలున్నాయి. భిన్న సంస్కృతులు, విశ్వాసాలకు చెందిన వీరంతా కొన్ని మినహాయింపులతో శతాబ్దాలుగా కలిసిమెలిసి ఉంటున్నారు. అయితే పరిమిత వనరులను ఇంతమందితో పంచుకోవాల్సి రావటంవల్ల అందరిలోనూ భయాందోళనలున్నాయి. ఇది సాయుధ బృందాలకు ఊపిరిపోస్తోంది. తమకు స్వయం పాలిత ప్రాంతాలు కావాలన్న డిమాండ్ బయల్దేరుతోంది. ఈ నేపథ్యంలో అక్కడ ఎంతో జాగ్రత్తగా అడుగు లేయాల్సి వుండగా ఇన్నాళ్లూ మణిపూర్ నిర్లక్ష్యానికి గురైంది. ఇప్పుడు బీరేన్ సింగ్ ప్రకటన తర్వాతైనా వాస్తవాల ఆధారంగా నిర్దిష్ట చర్యలు ప్రారంభం కావాలి. సమస్య బయల్దేరినప్పుడు కిందిస్థాయిలో తగిన చర్యలు తీసుకోవటంలో విఫలమైనప్పుడే అవి పెరిగి పెద్దవై పరిష్కారానికి అసాధ్యంగా పరిణమిస్తాయని అమెరికా మాజీ రక్షణమంత్రి రాబర్ట్ గేట్స్ ఒక సందర్భంలో అంటారు. మొన్న జూన్‌లో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సమస్య ఉగ్రరూపం దాల్చిందని చెప్పిన సంగతి మరిచిపోరాదు. బాధిత పక్షాలకు భరోసా కల్పించే విధంగా అడుగులేస్తే, ఉపాధి కల్పనకు నడుం బిగిస్తే క్రమేపీ అంతా సర్దుకుంటుంది. ఏ తెగ హక్కులకూ భంగం కలగనీయబోమని, మారణకాండ కారకులను కఠినంగా శిక్షిస్తామని సంకేతాలు పంపితే ఉద్రిక్తతల ఉపశమనానికి ఆ వాగ్దానాలు తోడ్పడతాయి. రాజకీయ పక్షాలు సైతం ఈ సమయంలో బాధ్యతాయుతంగా మెలగాలి.

# అమరావతిలో రూ.2,733 కోట్ల పనులకు పచ్చజెండా



అమరావతి,అమరావతిలో రూ.2,733 కోట్లతో చేపట్టనున్న పనులతో పాటు సీఆర్‌డీఏ 44వ సమావేశంలో నిర్ణయం తీసుకున్న రెండు పనులకు ఎపి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది.భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల జారీ అధికారంపై సమావేశంలో చర్చ జరిగింది. అనుమతులు జారీ చేసే అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ జరిగినది. మంత్రివర్గ సమావేశంలో 14 అంశాల ఎజెండాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనపై కేబినెట్‌లో చర్చ జరిగింది. జనవరి 8న ప్రధాని మోడీ వైజాగ్ రానున్నారు. వైజాగ్ పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రధాని పర్యటనకు భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచేందుకు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. రామాయపట్నంలో బీపీసీఎల్ ర్గి÷నైరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. నంద్యాల, వైఎస్ఆర్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ఎ÷–లాంట్ల ఏర్పాటుకు మంత్రివర్గం అంగీకరించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు సమాచారం. అమరావతిలో రెండు ఇంజనీరింగ్ కాలేజీల పనులకు గ్రీన్ సిగ్నల్ఇచ్చారు. భవనాలు, లేఔట్‌ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన సవరణ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ.83 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ.80 కోట్ల పెట్టుబడులకు అమోదంశ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ.1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,174 కోట్ల పెట్టుబడులకు ఆమోదం ఇచ్చింది. వీటితో పాటు చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది.ఎస్ఐపిబి అమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. ఈ పెట్టుబడులు వలన 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. నెల్లూరు జిల్లా రామయ్యపట్నం లో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు మంత్రి మండలి అమోదం తెలపనుంది. దీని వలన 2,400 మందికి ఉపాధి కలగనుంది. మొత్తం 9 మిలియన్ మెట్రిక్ టన్నులు సామర్థ్యంతో ఐదు బ్లాకుల్లో రానున్న ఈ ప్రాజెక్టులో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్, రిఫైనరీ, పెట్రోకెమికల్స్ యూనిట్స్, క్రూడ్ ఆయిల్ టెర్మినల్, గ్రీన్ హెచ్2, అడ్మినిస్ట్రేషన్ బ్లాకులు నిర్మించ నున్నారు. వచ్చే 20 ఏళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ. 88,747 కోట్ల ఆదాయం రానుంది.. 2029లోగా మొత్తం ప్రాజెక్టు పూర్తి కానుంది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ. 80 కోట్ల పెట్టుబడులకు అమోదం తెలపనుంది. దీంతో 2 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ. 1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. దీని ద్వారా 2,381 మందికి ఉపాధి కలుగనుంది..దీనికి కూడా క్యాబినెట్ ఆమోదం తెలపనుంది.. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులకు.. వీటితోపాటు సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉంది. గడిచిన ఆరు నెలల పాలన రానున్న ఏడాది పాలనలో తీసుకురావాల్సిన మార్పులు చేర్పులపై మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే మంత్రులందరి నుంచి పర్ఫామెన్స్ రిపోర్టులను తీసుకున్న సీఎం... వాటి పైన, తన వద్ద ఉన్న రిపోర్టుల వివరాలతో కలిపి క్యాబినెట్లో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది.

# జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి

హైదరాబాద్, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జిల నియామకానికి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపాను. 2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు వచ్చింది. కేసీఆర్ హయాంలోనే మేము పార్లమెంట్‌లో ఒత్తిడి చేసిన ఫలితంగా హైకోర్టు జడ్జిల సంఖ్యను 42కు పెంచారు. తెలంగాణ హైకోర్టుకు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా.. ఎప్పుడూ 23 మందికి మించి భర్తీ చేయడం లేదు. తెలంగాణ జడ్జిల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు. పూర్తి స్థాయిలో జడ్జిలను నియమిస్తే దళిత, గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. హైకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది.. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటే తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావు. సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థలో కూడా పాటించాల్సిందే. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హైకోర్టులో నలుగురు జడ్జిలు ఉన్నారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు కూడా న్యాయం జరుగుతుందన్నారు వినోద్ కుమార్. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల కష్టాలు పోవాలంటే నాగపూర్ తరహాలో జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు డబుల్

# తమిళనాడు సరిహద్దు గ్రామాల్లో జల్లికట్టు

చిత్తూరు,తమిళనాడు సంస్కృతి పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ కు పాకుతుంది. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగకు ముందు తమిళరాడెలో జల్లికట్టు పోటీలు నిర్వహిస్తారు. అయితే ప్రతి ఏడాది ఈ పోటీల చుట్టూ వివాదం జరుగుతుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జల్లికట్టు సంబరాలు ప్రారంభం అయ్యాయి. ఈ సంబరాలు నెల రోజుల పాటు రోజుకో గ్రామంలో జరగనున్నాయి. ఈ సంబరాలకు నిర్వాహకులతో పాటు స్థానిక అధికారులు, పోలీసులు, ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు .తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కొత్తశానంబట్లలో పశువుల పండుగ(జల్లికట్టు) నిర్వహించారు. పరిసరాల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పశువులను తీసుకొచ్చారు. వీటికి కొమ్ములు చెలిగి, రంగులు వేసి కొప్పులను తొడిగారు. నాయకులు, సినీనటులు, దేవుళ్ల ఫొటోలతో అలంకరించారు. రంగు కాగితాలు అంటించిన చెక్క పలకలతో పాటు, నగదు, దుస్తుల, విలువైన వస్తు సామగ్రిని కట్టారు. గ్రామ నడివీధిలో పశువులను గుంపులుగా వదిలారు. వేలాది మంది యువకులు అ÷–లలె అవతల నిలబడ్డారు. కోడెగిత్తలను నిలువరించేందుకు పోటీపడ్డారు. చెక్కపలకలను చేజిక్కించుకోవడంలో యువకుల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. కొందరు కింద పడటంతో పదిమందికిపైగా తీవ్రగాయాలు కాగా... మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. చెక్క పలకలను చేజిక్కించుకున్న యువకులు ఉత్సహంగా కేరింతలు కొట్టారు. పశువుల పండగను తిలకించడానికి వచ్చిన వారందరికీ గ్రామస్తులు భోజనం, తాగునీటి సౌకర్యం కల్పించారు...

## గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి ప్రణాళికలు

తిరువనంతపురం, జనవరి 2 : శబరిమల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు వేశారు. అయితే ఆ విమానాశ్రయం కోసం సుమారు 3.4 లక్షల చెట్లను తొలగించాల్సి ఉంటుందని కొట్టాయం జిల్లాశాఖ ఓ నివేదికను తయారు చేసింది. దీని కోసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదికను రూపొందించారు. ఒకవేళ ఎయిర్‌పోర్టు నిర్మిస్తే సుమారు 353 కుటుంబాలను తరలించాల్సి వస్తుందని రిపోర్టులో పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 3.3 లక్షల రబ్బరు, 2492 టేకు, 2247 వైల్డ్ జాక్, 1131 జాక్‌ఫ్రూట్, 828 మహోగని, 184 మామిడి చెట్లను తొలగించాల్సి ఉంటుంది. చెట్లతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న ఏడు మతపరమైన ప్రదేశాలను మార్చాల్సి వస్తోందని రిపోర్టులో తెలిపారు. శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు ద్వారా 347 కుటుంబాలు నేరుగా నష్టపోనున్నారు. దీంట్లో 238 కుటుంబాలు చెరువెల్లి ఎస్టేట్‌లో పనిచేస్తున్నారు. ఇక్కడే చెరువెల్లి జాతి ఆవు కూడా కనిపిస్తుంది. ఒకవేళ ఎస్టేట్‌ను మార్చేస్తే, అప్పుడు ఆవుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని రిపోర్టులో వెల్లడించారు. శబరిమల విమానాశ్రయం కోసం 1039.876 హెక్టార్ల భూమి అవసరం ఉంటుంది. ఆ భూమిని మణిమాల, ఎరుమేలి సౌత్ గ్రామాల నుంచి సేకరించనున్నారు. శబరిమల యాత్రికులు, ఎన్ఆర్ఐలు, పర్యాటకులు, ఇతర ప్రయాణికుల ఉద్దేశంతో కేఎస్ఐడీసీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. శబరిమల ఎయిర్‌పోర్టుతో ట్రావెన్‌కోర్ యాత్రా స్థలాలకు వెళ్లే మార్గాలకు దారి సులువు అవుతుంది. వావరు మసీదు, మారమన్ కన్వెన్షన్, ఎటుమన్నూర్ మహాదేవ ఆలయం లాంటి ప్రదేశాలకు యాక్సిస్ పెరుగుతుంది. స్థానికంగా ఆర్థిక వ్యవస్థ బలపడనున్నది. టూరిస్టుల సంఖ్య పెరగనున్నది. కుమరొక్కం బ్యాక్‌వాటర్స్, మున్నార్ హిల్ స్టేషన్స్, గావి ఫారెస్ట్, టెక్కడీ వైల్డ్‌లైఫ్ సాంక్చరీ, పెరియార్ టైగర్ రిజర్వ్, ఇడుక్కి డ్యామ్‌కు లింకు రోడ్డు ఈజీ అవుతుంది.

# కూటమిలో కుంపట్లు

అమరావతి,ఎన్నికల ముందు నుంచి ఒక్కటిగా కలిసి నడుస్తున్న మూడు కూటమి పార్టీల నడుమ వైసీపీ వలస నేతలు కుంపట్లు రాజేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు చూస్తుంటే బీజేపీ, జనసేన పార్టీల్లో చేరికలను టీడీపీ నేతలు బాహటంగా వ్యతిరేకిస్తున్నారు. ఎన్నికల ముందు తమను ఇబ్బంది పెట్టిన వారిని కూటమిలోకి ఎలా చేర్చుకుంటారని ప్రశ్నిస్తున్నారు. అయితే వైసీపీ నుంచి వలసలను వద్దని టీడీపీ నేతలు ఎంత గొంతు చీల్చుకున్న మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ మాత్రం వలస నేతలకు రెడ్ కార్పెట్ స్వాగతం పలకడమే చర్చనీయాంశమవుతోంది.ఏపీలో రాజకీయం హాట్ హాట్ గా మారుతోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు కూటమి కట్టిన టీడీపీ, బీజేపీ, జనసేన మధ్య ఇన్నాళ్లు మంచి సమన్వయమే కనిపించింది. అయితే ఇప్పుడు జనసేన, బీజేపీల్లో నేతల చేరికలు కూటమిలో విభేదాలకు కారణమవుతున్నట్లు చెబుతున్నారు. పాలనలో సమన్వయం చూపుతున్న అధికార పార్టీ నేతలు తమ స్వీయ రాజకీయ అకాంక్షలతో ఎవరికి వారే సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో మూడు పార్టీల్లో ఎవరు చేరినా ముందుగా చర్చించి సమన్వయం కుదిరాకే నిర్ణయం జరగాలనే ఒప్పందానికి తూట్లు పొడిచినట్లు కనిపిస్తోంది. ఇటీవల చోటు చేసుకున్న సంఘటనలు దీనికి ఉదాహరణగా చెబుతున్నారు.ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ నుంచి పెద్ద ఎత్తున వలసలకు నేతలు ప్రయత్నిస్తున్నారు. ప్రధానంగా టీడీపీ కుదరకపోతే జనసేన, బీజేపీల్లో చేరేలా పావులు కదుపుతున్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ఈ చేరికనలు ప్రోత్సహించరాదని కూటమి పార్టీలు నిర్ణయించాయి. ఎవరైనా వస్తామంటే వారి గత చరిత్రపై మూడు పార్టీలు చర్చించి ఏకాభిప్రాయం కుదిరితేనే ఆయా పార్టీలు చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని నిర్ణయించాయి. అయితే వైసీపీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.క్రిష్ణయ్య ఆ పార్టీకి, పదవులకు రాజీనామా చేసి టీడీపీ, బీజేపీలో చేరిన తర్వాత పరిస్థితిలో మార్పు కనిపిస్తోంది. మోపిదేవి, బీద మస్తాన్ రావు టీడీపీలో చేరడాన్ని బీజేపీ కానీ, జనసేన కాని వ్యతిరేకించలేదు. కానీ, వైసీపీ నుంచి జనసేనలో చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి, కిలారు రోశయ్య, బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ చైర్మన్ అడారి ఆనంద్ కుమార్ విషయంలో టీడీపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. అదేవిధంగా తాజాగా జనసేనలో చేరిన గంజి చిరంజీవి, జయమంగళం వెంకటరమణ విషయంలోనూ టీడీపీ వ్యతిరేకిస్తోంది.వైసీపీ నుంచి వలస వచ్చిన వారిలో బాలినేనితో ఒంగోలు టీడీపీ నేతలు ఇప్పటికీ దూరం పాటిస్తున్నారు. అక్కడి ఎమ్మెల్యే, టీడీపీ నేత దామచర్ల జనార్దన్, బాలినేని రాజకీయంగా ప్రత్యర్థులు. వీరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండేది. దీంతో ఇప్పటికీ బాలనేనిని కలుపుకుని వెళ్లలేకపోతున్నారు. అదేవిధంగా తాజాగా బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ చైర్మన్ అడారి ఆనంద్ కుమార్ విషయంలోనూ టీడీపీ నేతలు తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారు. ఆనంద్ కుమార్ వైసీపీలో ఉండగా, అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని అటువంటివారిని ఏలా చేర్చుకుంటారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిలదీస్తున్నారు. ఈ విషయంలో బీజేపీ పెద్దలకు తమ నిరసన తెలపాలని సీఎం చంద్రబాబును కోరారు అయ్యన్న. అదేవిధంగా పొన్నూరులో మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్యతో సిట్టింగ్ ఎమ్మెల్యే ధూళిపాల్ల నరేంద్రకుమార్ చాలా గ్యాప్ మెంటైన్ చేస్తున్నారు. తన కుటుంబ సభ్యుల పట్ల సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టింగుల వెనుక రోశయ్య ఉన్నారనేది ఎమ్మెల్యే ధూళిపాల్ల ఆరోపణ. దీనిపై పోలీసు కేసులు కూడా నమోదయ్యాయి.

# అందుకే ఆ దేవుణ్ని ప్రార్థించా : అజిత్ పవార్ తల్లి

ముంబై, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తల్లి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్, తన కుమారుడు మళ్లీ కలవాలని దేవుణ్ని ప్రార్థించినట్లు తెలిపారు. తన ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. కొత్త ఏడాది తొలి రోజైన బుధవారం అజిత్ పవార్ తల్లి ఆశా–తాయ్ పవార్, పంఢర్‌పూర్‌లోని ప్రసిద్ధ విఠల్, రుక్మిణీ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తన కుమారుడు, విడిపోయిన శరద్ పవార్ మధ్య మళ్లీ సయోధ్య కుదరాలని విఠల్ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. 'పవార్ కుటుంబంలో ఉన్న మనస్పర్థలన్నీ తొలగిపోవాలని నేను ప్రార్థించా. అజిత్, శరద్ పవార్ మళ్లీ కలవాలని నేను ప్రార్థించా. నా ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నా' అని అన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన తర్వాత అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, ప్రత్యర్థి శరద్ పవార్ వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శరద్ పవార్‌తో తన కుమారుడు మళ్లీ కలవాలని అజిత్ పవార్ తల్లి ఆశా–తాయ్ పవార్ బహిరంగంగా ప్రస్తావించడం ప్రాధాన్యత సంతరించుకున్నది. ఎన్సీపీలో కీలక నేత ప్రఫుల్ పటేల్ కూడా దీనిపై స్పందించారు. 'శరద్ పవార్ మాకు దేవుడు లాంటివారు. పవార్ కుటుంబం ఏకమైతే నేను చాలా సంతోషిస్తా' అని మీడియాతో అన్నారు.

# 132 గంటలు రద్దీ వల్ల రోడ్లపైనే వాహనాలు

న్యూఢిల్లీ, మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇప్పుడు ట్రాఫిక్ జామ్ పరంగా ఆసియాలోనే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు మొదటిస్థానంలో నిలిచింది. టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం.. ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ పీక్ అవర్స్‌లో కేవలం 10 కిలోమీటర్ల దూరానికి ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయం పడుతుంది. అంటే ఈ టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా దాదాపు 132 గంటలపాటు ట్రాఫిక్ జామ్‌లోనే చిక్కుకుపోతారు. అందుకు కారణంగా బెంగళూరులో రద్దీకి తోడు నగరం వేగంగా విస్తరిస్తుండటమే. దక్షిణ, ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళ్తుంటారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీంతో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. మరోవైపు ఈ సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రావడం లేదు. నగర రోడ్లలో ప్రయాణం నరకయాతంగా మారిపోయింది. ఇక పీక్స్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్‌ను తప్పించుకోవడం పెద్ద టాస్క్‌గా మారింది. ఇక ఈ జాబితాలో బెంగళూరు తర్వాత పూణె రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ 10 కిలోమీటర్ల దూరానికి 27 నిమిషాల 50 సెకన్ల సమయం పడుతోంది. ఆ తర్వాత ఫిలిప్పీన్స్‌లోని మనీలా (27 నిమిషాల 20 సెకన్లు), తైవాన్‌లోని తైచుంగ్ (26 నిమిషాల 50 సెకన్లు), జపాన్‌లోని సప్పోరో (26 నిమిషాల 50 సెకన్లు), తైవాన్‌లోని (26 నిమిషాలు), జపాన్‌లోని నగోయా (24 నిమిషాల 20 సెకన్లు), ఇండొనేషియాలోని జకార్తా (23 నిమిషాల 20 సెకన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. టామ్‌టామ్ ట్రాఫిక్ సూచిక 6 ఖండాల్లోని 55 దేశాల్లో ఉన్న 387 నగరాల మీద రీసెర్చ్ చేసి నివేదిక విడుదల చేసింది. నగరాల్లో సగటు ప్రయాణ సమయం, ఇంధన ఖర్చులతోపాటు మరికొన్ని అంశాలను ఆధారంగా చేసుకొని నివేదికను సిద్ధం చేసింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే యూకేలోని లండన్ అత్యంత నెమ్మదిగా వాహనాలు కదిలే నగరంగా నిలిచింది. ఇక్కడ సగటున 10 కిలోమీటర్ల దూరానికి 37 నిమిషాల 20 సెకన్ల సమయం పడుతుంది.

# గోల ఉండదా...?

అమరావతి,రాజకీయ పార్టీ అన్నాక సభ్యత్వాలు అన్నవి ఉండాల్సిందే. ఆ మాటకు వస్తే సినీ నటుల అభిమాన సంఘాలకూ సభ్యత్వాలు ఉంటాయి. కట్టుదిట్టంగా నడిచే ఏ అసోసియేషన్ కి అయినా సభ్యత్వాలు అన్నవి చాలా కీలకంగా ఉంటాయి. మరి 2011 మార్చిలో పుట్టిన వైసీపీలో సభ్యత్వాలు అన్నవి అయితే ఇటీవల కాలంలో ఎక్కడా వినిపించని ముచ్చటగానే ఉంది.పార్టీలో సాధారణ సభ్యత్వం క్రియాశీల సభ్యత్వం అని ఉంటాయి. దానికి ఒక రుసుమును పెట్టి చేర్పిస్తూ ఉంటారు. గ్రామ స్థాయిలో బూత్ లెవెల్ నుంచి సభ్యత్వాలను నమోదు చేస్తూ ఉంటారు. పాత వారి సభ్యత్వాలను కొత్తగా రెన్యూల్ చేయడమే కాకుడా కొత్త వారిని పార్టీలో చేర్చుకుని సంస్థాగతంగా బలోపేతం చేస్తారు.టీడీపీ విషయానికి వస్తే ప్రతీ రెండు మూడేళ్ళకూ సభ్యత్వ నమోదు క్రమ పద్ధతిలో చేపడుతుంది. అంతే కాదు ఎప్పటికపుడు పాత రికార్డులు అధిగమిస్తూ కొత్తగా సభ్యత్వాలను చేయిస్తూ అన్ని వర్గాలను ఆకట్టుకుంటుంది. టీడీపీ ఎన్నికల్లో పరాజయం పాలు అయినా జీవం కోల్పోకుండా పటిష్టంగా ఉండడానికి కారణం పార్టీ క్యాడర్ సభ్యత్వాలే అని గట్టిగా చెప్పాలి.ఈసారి టీడీపీ సభ్యత్వం 94 లక్షలకు పై దాటుతోంది అని అంటున్నారు. కోటి సభ్యత్వాలు చేర్పించాలన్నది టీడీపీ టార్గెట్ గా ఉంది. అంటే ఏపీలో ఓటు హక్కు ఉన్న ప్రతీ నలుగురిలో ఒకరు టీడీపీ సభ్యుడు అని ఆ పార్టీ గర్వంగా చెప్పుకుంటోంది. టీడీపీ ఒక్కటే కాదు జనసేన కూడా ఈసారి సభ్యత్వ నమోదు చాలా జోరుగా చేసింది. గామ వార్డు స్థాయిల నుంచి పెద్ద ఎత్తున ఔత్సాహికులను ఆ పార్టీలో చేర్పించారు. ఎక్కువగా యువత జనసేనలో చేరారు.బీజేపీ కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏపీలో చేపట్టింది అయిదు లక్షలకు తక్కువ కాకుండా సభ్యులను చేర్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇలా కూటమిలోని అన్ని పార్టీలు సభ్యాలు నమోదు చేయిస్తూ కొత్త పుంతలు తొక్కుతూ ఉంటే వైసీపీలో మాత్రం ఆ ముచ్చటే లేదని అంటున్నారు.వైసీపీ అయిదేళ్ళ పాలనలో పార్టీని సంస్థాగతంగా మరింతగా గట్టి పరచుకోవాల్సింది పోయి అసలు పట్టించుకోవడమే మానేశారని అలా కాడె వదిలేశారని కూడా అంతా అంటూ వచ్చారు. ఇపుడు అధికారం అయితే పోయింది. దాంతో పాటుగా పార్టీ ఎక్కడ దెబ్బ తిన్నది అన్న దాని మీద కచ్చితమైన విశ్లేషణ చేసుకుంటున్నారు. క్యాడర్ ని కాపాడుకోవాలని చూస్తున్నారు. జనవరి నెలాఖరు నుంచి జగన్ జిల్లా టూర్లు కూడా క్యాడర్ కోసం చేపడుతున్నట్లుగా చెబుతున్నారు.అలాగే నియోజకవర్గాలకు ఇంచార్జిలను నియమిస్తున్నారు. అదే విధంగా మండల గ్రామ స్థాయి కమిటీలను వేయబోతున్నారు. మరి ఇన్ని చేయాలనుకున్నపుడు సభ్యత్వ నమోదు అన్నది కూడా పనిలో పనిగా చేపడితే పార్టీ మరింతగా బలోపేతం అవుతుంది కదా అని అంటున్నారు. అంతే కాదు కొత్త నీరు వస్తుందని పార్టీలో పనిచేసే వారు సమర్ధులు విధేయులు యువత కూడా ఎక్కువగా వస్తారు అని అంటున్నారు.ఆ విధంగా చేయడానికి వైసీపీ అధినాయకత్వం ఇప్పటికైనా సిద్ధపడాల్సి ఉందని అంటున్నారు. ఏ పార్టీకైనా సభ్యత్వాలే జవం జీవం అన్న సంగాతి వైసీపీ పెద్దలకు తెలియనిది కాదని అంటున్నారు. మరి ఆ దిశగా వైసీపీ ఏమైనా కార్యచరణ కొత్త ఏడాదిలో

# 'ఆప్'కి అగ్ని పరీక్ష!

న్యూఢిల్లీ,ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేత అర్వింద్ కేజ్రీవాల్ రాజకీ యాలకు అగ్నిపరీక్ష రేపటి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు. 2025 ఆరంభంలో జరిగే ఈ ఎన్నికల తర్వాత, ఏడాది చివర్లో జరగాల్సిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల వరకు దేశంలో ఎన్నికలేవీ లేవు. కేంద్రంలోని ఎన్‌డిఎ, ముఖ్యంగా కూటమి పెద్దన్న బిజెపి తలపోస్తున్నట్టు 'ఒక దేశం ఒక ఎన్నిక' ఫలితంగా జమిలి ఎన్నికలు 2027లోనే జరిపేట్టయితే, ఇక 2026 లోనూ ఏ ఎన్నికలూ ఉండక పోవచ్చు.బిజెపి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడోసారి గెలవటం ఆప్‌కు అతిపెద్ద పరీక్ష! పాతికేళ్ల తర్వాత ఢిల్లీ అసెంబ్లీ పీఠం తిరిగి దక్కించుకోవడం బిజెపికి అంతకన్నా పెద్ద సవాల్!! ఢిల్లీ అసెంబ్లీ గెలుచుకోవడాన్ని కాంగ్రెస్ ఒక సవాల్‌గానే స్వీకరిస్తున్నట్టు లేదు. దేశంలో ప్రధాన ప్రతిపక్ష 'ఇండి యా కూటమి'లో కాంగ్రెస్ ఆప్ భాగస్వాములే అయినా%ౌ% ఢిల్లీ ఎన్నికలకు వారి మధ్య పొత్తు సూచనలు కనిపించడం లేదు. అది కూడా ఆప్ విజయావకాశాల్ని ప్రభావితం చేసేదే! ఇక్కడ ముఖాముఖి పోటీయా? ముక్కోణపు పోటీయా ఇంకా తేలాల్సే ఉంది.దేశంలోని మిగతా ప్రాంతాల్లోకి 'ఆప్' రాజకీయ విస్తరణకు దేశ రాజధాని నగరమైన ఢిల్లీయే ముఖ్యపీఠం! ఢిల్లీ, అటు ఇటు కాని అర్ధ రాష్ట్రమే అయినా పలు ప్రత్యేకతలతో రాజకీయాల్లోకి వచ్చిన ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్‌కి అదొక ప్రయోగశాల అయింది. బలమైన ప్రత్యర్థి బిజెపితో పోరుకు వేదికయింది. పొరుగునున్న పంజాబ్ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేంతగా ఆప్ విస్తరణకు ఢిల్లీ దోహదపడింది. సంపూర్ణ రాష్ట్రమైన పంజాబ్ నుంచే నలుగురు ఎంపిలతో పార్లమెంటులోనూ ఆప్‌కి ప్రాతినిధ్యం దక్కింది. కానీ, అదే వాతావరణం ఉండే మరో పొరుగు రాష్ట్రం హర్యానాలో ఆప్ విస్తరణకు ఢిల్లీ ఆధిపత్యం ఏమీ పనికి రాలేదు. ఉత్తర్‌ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, గోవా, గుజరాత్ తదితర రాష్ట్రాల్లోనూ విస్తరణకు లోగడ ఆప్ ప్రయత్నించినా, ఏ విధమైన సానుకూలతా లభించలేదు. ఢిల్లీ లిక్కర్ స్కామ్, కేజ్రీవాల్ అరెస్టు, ఆయన రాజీనామా, మరొకరు ముఖ్యమంత్రి అవడం%ౌ% వంటి పరిణామాల దరిమిలా ఉత్పన్నమైన రాజకీయ పరిస్థితుల్లో 'ఆప్' ప్రజాదరణ ఎలా ఉంది? కేజ్రీవాల్ ప్రతిష్ఠపై ప్రభావమెంత? ఆప్‌కు కాంగ్రెస్‌తో పొత్తు ఆస్కారముందా? ఏయే అంశాలు ఢిల్లీ ఎన్నికల సరళిని ప్రభావితం చేస్తాయి..?ఆప్ మళ్లీ గెలిచేనా? సమాధానాలెలా ఉన్నా ఇవన్నీ ఆసక్తి రేకెత్తించే ప్రశ్నలే! 'మూడ్ ఆఫ్ ది నేషన్' పేరిట 'ఇండియా టుడే' వంటి ప్రతిష్ఠాత్మక మీడియా సంస్థ నిర్వహించిన సర్వే ఫలితాల్లోనూ ఆప్ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నట్టే వెల్లడయింది. అందుకేనమో, ప్రతి మహిళకు నెలకు వెయ్యి రూపాయల నుంచి పూజారులు గ్రంథిలకు నెలనెలా 18 వేల జీతం వరకు%ౌ% ఎడాపెడా వరాల జల్లు కురిపిస్తున్నారు. రాజకీయ ప్రయోజనాలకన్నా ఇతరేతర అంశాలకే ప్రాధాన్యత ఇస్తున్నారంటూ కాంగ్రెస్ ఆప్ నేతలు పరస్పరం నిందించుకుంటున్నారు. ఇంకో వైపు ఓటర్ల జాబితాల్లో మాయ చేస్తున్నారంటూ ఆప్ బిజెపి నాయకులూ పరస్పరం నిందించుకుంటూ%ౌ% దేశ రాజధానిలో రాజకీయ వేడిని రగిలిస్తున్నారు. ఏమైనా ఈ ఎన్నికల్లో, పాలకపక్షమైన ఆప్ గెలుపోటముల్ని రెండు మూడంశాలు ప్రభావితం చేసే ఆస్కారం బలంగా కనిపిస్తోంది.బహుముఖాలుగా బిజెపి చేస్తున్న ప్రచారం, ప్రయత్నాల ఫలితంగా ఢిల్లీలో 'ఆప్'కు జనాదరణ కొంత తగ్గిందనే స్థూలాభిప్రాయం ఉంది. 'ఈసారి పోటీ గట్టిగానే ఉంటుంది. ఆప్, బిజెపిలలో ఎవరిది పైచేయి అవుతుందో చెప్పలేం' అని, ఆటో నడుపుకునే ఓల్డ్ ఢిల్లీ నివాసి చందన్ సింగ్ చెప్పిన మాటల్ని బట్టి పరిస్థితిని కొంత మేర అర్థం చేసుకోవచ్చు. 'ఆప్ భిన్నమైన పార్టీ' అన్న ముద్రను చెరిపి వేసే ప్రయత్నం ముమ్మరంగా సాగుతోంది. ఢిల్లీ ప్రభుత్వపు ఎక్సైజ్ పాలసీని తప్పుబడుతూ నమోదైన 'లిక్కర్ స్కామ్' కేసులో అంతిమంగా ఏం తేలుతుందో తెలీదు కానీ, 'ఆప్ కూడా మిగతా అన్ని రాజకీయ పార్టీల్లాగే%ౌ% అవినీతి చేస్తుంది. గెలుపు కోసం జిమ్మిక్కు ఎన్నికల రాజకీయాలకు తలపడుతుంది' అనే ప్రచారాన్ని ఢిల్లీ వాసుల్లోకి బలంగా తీసుకువెళ్లటంలో ప్రత్యర్థులు, ముఖ్యంగా బిజెపి వారు విజయం సాధించారు.ప్రత్యేక సానుభూతి లేని పరిస్థితుల్లో కేజ్రీవాల్ ఇప్పుడు ప్రధానంగా తన 'ప్రజా సంక్షేమం జవాబుదారు ప్రభుత్వం' కార్డు మీదే ప్రజామద్దతు గెలవాల్సి ఉంటుంది. విద్య, వైద్యం, విద్యుత్తు, నివాసం%ౌ% తదితరాంశాల్లో ఆప్ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి ప్రజామన్నన పొందిన విషయం తెలిసిందే! ఢిల్లీలో కాంగ్రెస్, బిజెపియేతర పార్టీల ఓట్లతో ఎదిగిన ఆప్, సదరు ఓటు బ్యాంకుల్ని ఇప్పుడు ఏ మేర నిలుపుకోగలుగుతుంది? అన్నది ప్రశ్న. ముఖ్యంగా కాంగ్రెస్ తిరిగి పుంజుకుంటే పేద, దళిత, ముస్లిం ఓటులో ఎంత నిలుపుకోగలదు? నిలుపుకోలేకుంటే ఆ మేర కొత్త ఓటర్లను ఆప్ ఎక్కడ్నుంచి ఆకట్టుకోగలదు? అన్నవి ప్రశ్నలు. దేశంలో, అతి ప్రజాదరణ కలిగిన రెండో ముఖ్యమంత్రిగా ఓ సర్వేలో నిలిచిన కేజ్రీవాల్ ప్రతిష్ఠ, ఫిబ్రవరి 24లో ఉన్న 19.6% నుంచి ఆగస్టు 24 నాటికి 13.8 శాతానికి పడిపోయింది.ముఖ్యమంత్రిగా ఆయన పనితీరుపై ప్రజల్లో సంతృప్తి శాతం కూడా 58 (ఆగస్టు 23) నుంచి 44 (ఆగస్టు 24)కి తగ్గింది. ఉచితాలపైన, లిక్కర్ స్కామ్‌పైన సాగుతున్న విమర్శలు, ఆరోపణల తాలూకు వ్యతిరేక ప్రచారం ఈ పతనానికి కారణం కావచ్చు. అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక పార్టీ వైపు మొగ్గి, లోక్‌సభకు మాత్రం జాతీయ పార్టీకి దన్నుగా నిలిచే చరిత్ర ఢిల్లీ ఓటర్లకుంది. అందుకే, 2014, 2019, 2024 మూడు ఎన్నికల్లోనూ ఆప్‌కు ఒక ఎంపి సీటూ ఇవ్వని ఓటర్లు 2013, 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం



ఆప్‌కే పట్టం కట్టారు. కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ, 'జైల్ కా బద్‌లా ఓట్ సే' అని ప్రచారం చేసినా 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 54% ఓట్లు (మొత్తం 7 సీట్లూ)ఇచ్చి, ఒక్క సీటూ లేకుండా ఆప్‌ను 24% ఓటు వాటాతో జనం సరిపెట్టారు.ఎన్నికలను బట్టి వైఖరి మార్చి ఓట్లేసే పౌరులుండటం ఢిల్లీ ఎన్నికలబరి ప్రత్యేకత. పోటీ పడే పార్టీలు అవే అయినా.. లోక్‌సభ ఎన్నికల్లో ఒక రకంగా, అసెంబ్లీ ఎన్నికల్లో మరో రకంగా, మున్సిపల్ ఎన్నికల్లో ఇంకో రీతిన ఓటర్లు మొగ్గుచూపడం ఇక్కడ తరచూ జరుగుతోంది. వేర్వేరు ఎన్నికల్లో, ఆయా పార్టీలు పొందుతున్న ఓటు శాతాలు, సందర్భాన్ని బట్టి అవి మారే సరళిని చూస్తే%ౌ% పొత్తులు కీలక పాత్ర పోషించే అవకాశముంది. గత ఎన్నికల గణాంకాలు చూస్తే, 'అసెంబ్లీలో మీకు దన్నుగా ఉంటాం, లోక్‌సభకు మాత్రం బిజెపిని గెలిపిస్తాం' అని ఢిల్లీ ఓటర్లు ఆప్‌కు చెబుతున్నట్టుంది. 2015 అసెంబ్లీ ఎన్నికల మీద పోల్చి చూస్తే, 2019 లోక్‌సభ ఎన్నికల్లో 36% ఓటు వాటా ఆప్ నష్టపోయింది. మళ్లీ 2020 అసెంబ్లీ ఎన్నికల నాటికి 36% ఓటు వాటా (18% కాంగ్రెస్ నుంచి, 18% బిజెపి నుంచి) తిరిగి పెంచుకోగలిగింది.2020 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చినా%ౌ% 2024 లోక్‌సభ ఎన్నికల్లో 30% ఓటు వాటాను ఆప్ (బిజెపికి 16%, కాంగ్రెస్‌కు 14%) మళ్లీ కోల్పోయింది. అంటే, ఢిల్లీ మొత్తం ఓటర్లలో ఒక 30% మంది నిర్దిష్టంగా ఏ పార్టీ సిద్ధాంతానికీ కట్టుబడ్డ విధేయత లేకుండా, ఎన్నికసందర్భం, పరిస్థితిని బట్టి అటు, ఇటు మారే స్వేచ్ఛా ఓటర్లుగా ఉన్నారు. గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో లాగానే, వారు రేపటి ఎన్నికల్లోనూ ఆప్‌తో ఉంటారా? బిజెపి తీవ్ర ప్రయత్నాల కారణంగానో, విడిగా పోటీపడుతున్న కాంగ్రెస్ 'పార్టీ పునర్వికాస' ప్రయత్నాల ఫలితంగానో%ౌ% మరే ఇతర కారణాలతోనో అందులో చీలిక వస్తుందా? అన్నది ఆప్ విజయావకాశాల్ని ప్రభావితం చేస్తుంది. అంతకు మున్ను వరుసగా మూడు పర్యాయాలు షీలాదీక్షిత్ నేతృత్వంలో గెలిచిన కాంగ్రెస్ ఢిల్లీలో పదకొండేళ్లుగా ఓటమి బాటలోనేసాగుతోంది. ప్రధానంగా 'ఆప్' ఓటంతా ఒకప్పటి కాంగ్రెస్ ఓటు బ్యాంకులే కనుక, ఈ బ్రాకెట్ (30%) ఓట్లలో సగం ఓట్లను కాంగ్రెస్ తిరిగి తనవైపు తెచ్చుకోగలిగినా%ౌ% ఆప్‌కు కష్టాలు తప్పవు. దానికి తోడు, బిజెపి ప్రచారాలు ప్రజల్లో బలంగా నాటుకొని, ఏ మాత్రం తన పరిస్థితిని ఆ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ మెరుగుపరచుకున్నా ఆప్ నిలువునా మునగడం ఖాయం!కేజ్రీవాల్‌ను, ఆయన నేతృత్వంలోని ఆప్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించే ఢిల్లీ ఓటర్లు, రెండు జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ మధ్య చీలడం మంచిదే అని కొందరు విశ్లేషకులంటారు. కానీ, గత ఎన్నికల గణాంకాల పట్టిక మాత్రం అందుకు భిన్నంగా ఉంది. కాంగ్రెస్ ఓ ఎన్నికల్లో తన ఓటు వాటా శాతాన్ని పెంచుకున్నపుడు, ఆ మేర ఆప్ నష్టపోయింది. ఆప్ బాగా పుంజుకొని, గెలుపు బాటపట్టిన ప్రతిసారీ కాంగ్రెస్ అట్టడుక్కు జారిపోయింది. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని ఢిల్లీ ఓటర్లు నిర్ణయించినపుడల్లా%ౌ%. బిజెపి వ్యతిరేక ఓటు కాంగ్రెస్ ఆప్ మధ్య నిలువునా చీలింది. లోక్‌సభ ఎన్నికల్ని పక్కకు పెట్టి చూసినా%ౌ% 2015 అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గిన ఆప్, 2017 ఢిల్లీ మహానగర కార్పొరేషన్ (ఎంసిడి) ఎన్నికల్లో, అంతకు ముందరి తన ఓటు వాటా 54% నుంచి 26కి పడిపోయి (28% నష్టం) ఓటమి పాలయింది. అప్పుడు కాంగ్రెస్ 11%, ఇతర పార్టీలు 13% ఓటు వాటా పొందాయి. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 4% ఓటు వాటా పొందిన కాంగ్రెస్, 2022 ఎంసిడి ఎన్నికల్లో పరిస్థితిని 12% కి పెంచుకున్నపుడు (8% వృద్ధి), బిజెపి కేవలం 3% ఓటు ఆధిక్యతతో కనాకష్టంగా నాటి ఎంసిడి ఎన్నికలు గెలిచి, బయటపడింది.ఢిల్లీ, పంజాబ్ రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పైన గెలిచే ఆప్ సొంత ప్రభుత్వాలను ఏర్పరచింది. ఏ ప్రమాణాలతో చూసినా%ౌ% ఢిల్లీలో కాంగ్రెస్ పెరుగుదల 'ఆప్' అవకాశాలను దెబ్బ తీసేదే! కానీ, కేజ్రీవాల్ కాంగ్రెస్‌పై కాలు దువ్వటమే కాకుండా, కాంగ్రెస్ లేని 'ఇండియా కూటమి' బలోపేతానికైనా 'సై' అంటున్నారు. కాంగ్రెస్ నాయకుడు సందీప్ దీక్షిత్, ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్‌లు గొంతు పెంచి, పరస్పరం తిట్టుకుంటున్న తీరు, రెండు పార్టీల మధ్య పెరిగిన అంతరానికి ప్రతీకంగా కళ్లకు కడుతోంది. కాంగ్రెస్ విడిగా పోటీ చేస్తానంటోంది. ఆప్ అంతకన్నా గట్టి స్వరంతో పొత్తు లేదని చెబుతోంది. కానీ, ఆ పార్టీ పీకల్లోతు కష్టాల్లో ఉంది. ఆప్‌ను, ఏం చేసైనా గెలువనీయొద్దని బిజెపి ఈసారి సర్వశక్తులూ ఒడ్డాలన్న పట్టుదలతో ఉంది. ఈ సంక్లిష్ట పరిస్థితుల నడుమ దేశ రాజధాని ఢిల్లీ రాజకీయ వాతావరణం, ఎముకలు కొరికే శీతాకాలపు చలిలో కూడా రోజురోజుకూ వేడెక్కుతోంది.

# అసదుద్దీన్ పిటిషన్ విచారణకు సుప్రీం ఒకే

న్యూఢిల్లీ,1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు ఇవాళ అంగీకారం తెలిపింది. 1947, ఆగస్టు 15వ తేదీ నాడు మతపరమైన స్థలాల అంశంలో ఎటువంటి చట్టం అమలులో ఉందో, అదే తరహా విధానాన్ని మెయిన్‌టేన్ చేయాలని ఆ పిటిషన్‌లో కోరారు. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో విచారణ చేపట్టింది. ప్రార్థనా స్థలాలకు చెందిన కేసులతో లింకున్న వాటికి అసద్ పిటీషన్‌ను జోడించాలని సుప్రీం ఆదేశించింది. ఫిబ్రవరి 17వ తేదీ ఆ పిటిషన్‌పై విచారణ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ అసదుద్దీన్ తరపున అడ్వకేట్ నిజాం పాషా వాదించారు.

# మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు

న్యూఢిల్లీ,జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్‌ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్‌ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

# మౌనం వెనుక మతలబేంటి?

హైదరాబాద్,ఈటల రాజేందర్.. 20ఏళ్లుగా తెలంగాణ రాజకీయాల్లో..తెలుగు స్టేట్స్‌లో పరిచయం అక్కర్లేని నేత. రెండు దశాబ్ధాలుగా పొలిటికల్‌గా లైమ్ లైట్‌లో ఉంటూ వచ్చిన ఆయన.. ఇప్పుడు సైలెంట్ అయిపోయారన్న టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం బీజేపీలో ఉన్న ఆయన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలనుకుంటున్నారు.అందుకోసం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ఉన్న సాన్నిహిత్యంతో ప్రయత్నాలు కూడా చేశారు. ఈటలకు రాష్ట్ర రథసారథి పగ్గాలు అప్పగించేందుకు.. బీజేపీ అధిష్టానం కూడా ఒకానొక టైమ్‌లో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందట. కిషన్‌రెడ్డి స్థానంలో ఈటల రాజేందర్‌ను స్టేట్ ప్రెసిడెంట్ చేయడం ఖాయమన్న ప్రచారం కూడా అప్పట్లో జోరుగా సాగింది. ఇప్పుడు కూడా రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో ఈటల రాజేందర్ పేరు వినిపిస్తోంది.అయితే ఈటల రాజేందర్ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యేందుకు ఎన్నో ఈక్వేషన్స్ అడ్డొస్తున్నాయట. ఆయన వామపక్ష భావజాలం ఉన్న PDSU నుంచి వచ్చిన నేత కావడంతో..రాష్ట్ర బీజేపీలో కొందరు ఆయనకు రాష్ట్ర పగ్గాలు దక్కకుండా అడ్డుకుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈటలను స్టేట్ ప్రెసిడెంట్ చేస్తే తప్పుడు సంకేతాలు వెళ్తాయని..పార్టీ క్యాడర్ సహకరించే పరిస్థితి ఉండదని..పలువురు బీజేపీ నేతలు అడ్డు పుల్లలు వేస్తున్నారట. అందుకు కారణం ఆయనకు ఆర్‌ఎస్‌ఎస్ బ్యాగ్రౌండ్ లేకపోవడమేనట.

సొంత ఎదుగుదల కోసమే ప్రయత్నం అంటూ..

అంతేకాదు బీజేపీలో చేరిన తర్వాత కూడా ఈటల పార్టీ భావజాలాన్ని పూర్తిగా పునికిపుచ్చుకోవడం లేదని..సొంత ఎదుగుదల కోసమే ప్రయత్నం చేస్తున్నారని అధిష్టానం పెద్దలకు కొందరు ఫిర్యాదులు చేశారట. దీంతో భగవంతుడు కరుణించినా.. పూజారి వరమివ్వడం లేదన్న పరిస్థితిని ఫేస్ చేస్తున్నారట ఈటల. బీజేపీ పెద్దలు తనను అధ్యక్షుడ్ని చేసేందుకు సిద్ధంగా ఉన్న రాష్ట్ర నేతలు అడ్డుకుంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. అందుకే కొన్ని రోజులుగా సైలెంట్‌గా ఉంటున్నారట ఈటల. పార్టీ ఆఫీస్‌కు కూడా అంతంత మాత్రంగానే వస్తున్నారట.వామపక్ష భావజాలం ఉన్న RSU నుంచి ప్రస్థానం ప్రారంభించి.. బీఆర్‌ఎస్ పార్టీలో తెలంగాణ ఉద్యమం తనవంతు పోషించారు ఈటల. ఆ తర్వాత కేసీఆర్‌తో గ్యాప్ వచ్చి.. కారు పార్టీని వీడారు. అప్పటి నుంచి ఆయన రాజకీయ ఎదుగుదుల ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కి అన్నట్లుగా ఉందట. బీఆర్‌ఎస్‌లో ఉన్నప్పుడు దక్కిన గౌరవం..ఇప్పుడు బీజేపీలో దక్కుతున్న గౌరవాన్ని లెక్కేసుకుంటున్న ఈటల.. అసంతృప్తిలో ఉన్నారట. ఈ విషయాన్ని మీడియా ఇంటర్వ్యూల్లో ఆయనే పలుమార్లు ఇండైరెక్టుగా చెప్పారు.

కేసీఆర్‌ను ఓడిస్తానంటూ గజ్వేల్‌లో పోటీ

ఈటల 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సొంత నియోజకవర్గం హుజురాబాద్‌తో పాటు.. కేసీఆర్‌ను ఓడిస్తానంటూ గజ్వేల్‌లో పోటీ చేశారు. రెండు చోట్ల ఓడిపోయారు. లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత తనకు అధ్యక్ష పదవి దక్కడం ఖాయమని భావించారు. ఇంటిపోరుతో ప్రెసిడెంట్ పదవి దక్కేలా లేదని..తగిన గౌరవం ఇవ్వడం లేదని అనుచరుల దగ్గర అసహనం వ్యక్తం చేస్తున్నారట ఈటల. పైగా పార్టీలో బలమైన బీసీ లీడర్‌గా ఉన్న తమ నేతకు చెక్ పెట్టేలా.. ఆర్.కృష్ణయ్యను రాజ్యసభకు ఎంపిక చేశారనే అభిప్రాయం..ఈటల అనుచరుల్లో వ్యక్తం అవుతుందట.పార్టీ అధ్యక్ష పదవి కోసం ఓ రేంజ్‌లో ట్రై చేసిన ఈటల..స్టేట్ బీజేపీ లీడర్ల సహకారం లేకపోవడంతో డైలమాలో పడిపోయారట. అయితే ఈటల తన 20మంది అనుచరులకు గత ఎన్నికల్లో టికెట్లు ఇప్పించుకున్నారని..వాళ్లెవరికీ డిపాజిట్లు కూడా రాలేదని పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లారట రాష్ట్ర నేతలు.అంతేకాదు ఈటల అధ్యక్షుడైతే ఆయన అనుచరులకు..ఆయన భావజాలం వ్యక్తులకే టికెట్లు ఇప్పించుకుంటారని..దాంతో పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని ఉన్న నేతలకు అన్యాయం జరుగుతుందని చెప్తున్నారట. ఈ పరిస్థితుల్లో అధ్యక్ష పదవి రాదేమోనన్న డైలమాలో పడిపోయారట ఈటల. అందుకే గమ్మున ఆయన పని ఆయన చేసుకుంటున్నారట. బీఆర్‌ఎస్‌కు, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎంత పోరాడినా..పార్టీ పటిష్టత కోసం శ్రమిస్తున్నా..ఫలితం లేదని..అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. ఈ నేపథ్యంలో ఈటల రాజకీయ అడుగులు ఎటువైపు పడుతాయనేది చర్చనీయాంశంగా మారింది.

# సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్



హైదరాబాద్, రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి%ౌ% ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు.

# ఒకతాటిపైకి పవార్ ఫ్యామిలీ!



హైదరాబాద్,పవార్ ఫ్యామిలీ మళ్లీ కలిసిపోతుందా? రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి పవార్ కుటుంబం ఒక్కటి కానుందా? అంటే అవుననే సమాధానం వస్తోంది. తాజా పరిణామాలను గమనిస్తే ఈ దిశగా అడుగులు పడుతున్నట్టు కనబడుతోంది. కుటుంబ పెద్ద అయిన శరద్ పవార్‌పై 2023, జూలైలో అజిత్ పవార్ తిరుగుబాటు బావుటా ఎగరవేయడంతో పవార్ ఫ్యామిలీ రెండుగా చీలిపోయింది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీని చీల్చి శివసేన–బీజేపీ మహాయుతి సర్కారు పంచన చేరి పెద్దాయన పెద్ద షాకే ఇచ్చారు అజిత్ పవార్. అప్పటి నుంచి ఇద్దరు అగ్రనేతల మధ్య రాజకీయ వైరుధ్యాలు కొనసాగుతున్నాయి.

**కలిసిపోవాలని కోరుకున్నా**

తాజాగా ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తల్లి ఆశా–తాయ్ పవార్ చేసిన వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి. నూతన సంవత్సరం తొలిరోజు సందర్భంగా బుధవారం పండరీపూర్ శ్రీ విఠల రుక్మిణిమాయిలను ఆమె దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఆసక్తిర వ్యాఖ్యలు చేశారు. రాజకీయ అంతరాలు సమసిపోయి పవార్ కుటుంబమంతా ఏకతాటి పైకి వచ్చేలా కటాక్షించాలని విఠలేశుడిని కోరుకున్నట్టు తెలిపారు. 'పవార్ కుటుంబంలో ఉన్న మనస్పర్థలన్నీ తొలగిపోవాలని.. అజిత్, శరద్ పవార్ మళ్లీ కలిసిపోవాలని దేవుడిని కోరుకున్నాను. నా ప్రార్థనలు నెరవేరుతాయని ఆశిస్తున్నా'నని ఆశా పవార్ అన్నారు.

**పెద్దాయన అంటే చాలా గౌరవం**

పవార్ ఫ్యామిలీ ఏకతాటిపైకి వస్తే అంతకంటే ఆనందం మరోటి ఉండదని ఎన్సీపీ సీనియర్ నేత ప్రఫుల్ పటేల్ వ్యాఖ్యానించారు. తమకు వ్యతిరేక పక్షంలో ఉన్నప్పటికీ పెద్దాయన అంటే అజిత్‌కు చాలా గౌరవం ఉందని తెలిపారు. 'శరద్ పవార్ మాకు తండ్రి లాంటివారు. భిన్నమైన రాజకీయ వైఖరిని తీసుకున్నప్పటికీ, మేము ఎల్లప్పుడూ ఆయనను గొప్పగా గౌరవిస్తాం. పవార్ కుటుంబం మళ్లీ కలిస్తే చాలా సంతోషిస్తాం. నన్ను నేను పవార్ కుటుంబంలో భాగమని భావిస్తున్నా'నని ప్రఫుల్ పటేల్ వ్యాఖ్యానించారు.

**అప్పుడు చాలా బాధపడ్డాం**

ఎన్సీపీ మరో సీనియర్ నాయకుడు, మహారాష్ట్ర మంత్రి నరహరి జిర్వాల్ ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శరద్, అజిత్ పవార్ తిరిగి చేతులు కలిపితే పార్టీకి, కార్యకర్తలకు మేలు జరుగుతుందని అన్నారు. శరద్ పవార్‌ను తాము చాలా గౌరవిస్తామని, పార్టీ చీలిపోయినందుకు బాధపడ్డామని ఆయన తెలిపారు.

**పెద్దాయనతో అజిత్ భేటీ వెనుక..**

శరద్, అజిత్ మళ్లీ చేతులు కలుపుతారని గత కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. ఆశా పవార్ వ్యాఖ్యలు ఈ ప్రచారానికి మరింత బలాన్నిచ్చాయి. మరో సంఘటన కూడా ఈ ప్రచారానికి ఊతంగా నిలిచింది. పార్టీని చీల్చిన తర్వాత తనపై తీవ్ర ఆగ్రహంగా ఉన్న పెద్దాయనను అజిత్ గత డిసెంబర్ నెలలో కలవడంతో ఈ ప్రచారం మొదలయింది. పుట్టినరోజు సందర్భంగా ఢిల్లీలో ఉన్న శరద్ పవార్‌ను డిసెంబర్ 12న అజిత్ కుటుంబ సమేతంగా కలిశారు. పెద్దాయనకు జన్మదిన శుభాకాంక్ష తెలిపి ఆయన ఆశీర్వాదం కూడా తీసుకున్నారు. అయితే అరగంట పాటు వీరిద్దరి మధ్య రాజకీయ చర్చలు నడిచాయని, త్వరలోనే పవార్ ఫ్యామిలీ కలిసిపోవడం ఖాయమని వార్తలు వచ్చాయి. అయితే ఈ ప్రచారాన్ని అజిత్ తోసిపుచ్చారు. కుటుంబ విషయాలు మాత్రమే మాట్లాడుకున్నామని, రాజకీయాల ప్రస్తావన రాలేదని వివరణ ఇచ్చారు. మున్ముందు ఏం జరుగుతుందో చూడాలి.

# అటవీ భూములనూ అప్పనంగా బొక్కేశారు..



అమరావతి,వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలన అవినీతికి హద్దే లేదన్నట్లుగా సాగింది. ఆ పార్టీ నేతలు అందినకాడికి ప్రభుత్వ భూములతోపాటు అటవీ భూములు, ప్రైవేట్ భూములను కబ్జాలు చేసేశారు. మరికొన్ని భూములను తక్కువ ధరకే జగన్ ప్రభుత్వం తన అనుకూల ట్రస్టులకు, కంపెనీలకు కట్టబెట్టేసింది. ఫలితంగా ప్రజలకు మేలు చేస్తారని అధికారాన్ని అప్పగిస్తే.. జగన్ మాత్రం తన హయాంలో ప్రభుత్వ, ప్రైవేట్ భూములను దోచుకోవటమే పనిగాపెట్టుకొని పాలనను గాలి కొదిలేశారు. దీంతో వైసీపీ హయాంలో రాష్ట్రం కనీస అభివృద్ధికి నోచుకోకపోవడంతో దేశంలోనే ఏపీ అట్టడుగు స్థాయికి వెళ్లిపోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తరువాత 2014లో తొలిసారి జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేశారు. అమరావతిని ఏపీ రాజధానిగా ఏర్పాటు చేయడంతోపాటు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పరుగులు పెట్టించాడు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా ఐదేళ్లు చంద్రబాబు హయాంలో రాష్ట్రం అన్నిరంగాల్లో ముందుకు దూసుకెళ్లింది. 2019 ఎన్నికల్లో ప్రజలు ఒక్క చాన్స్ ప్లీజ్ అన్న జగన్ ను నమ్మి ఆయనకు అధికారాన్ని కట్టబెట్టారు. ముఖ్యమంత్రి చైర్‌లో కూర్చున్న మొదటి రోజు నుంచే జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి.. రాష్ట్రాన్ని దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారు. జగన్ మోహన్‌రెడ్డితో సహా ఆయన కేబినెట్‌లోని మంత్రులు, వైసీపీ ముఖ్యనేతలు ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ, ప్రైవేట్ భూములను దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారు. ఐదేళ్లు మంత్రిగా కొనసాగిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబం పెద్ద ఎత్తున భూములకు కబ్జాచేసింది. పెద్దిరెడ్డి తన సతీమణి, కుమారుడి పేరుతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వందల ఎకరాల భూములను కబ్జా చేశారు. ఆయన తమ్ముడు, ఇతర కుటుంబసభ్యులు వారి అనుచరులు, బినామీల పేర్లతో దోచుకున్న భూములకు లెక్కేలేదు. విశాఖలో విజయసాయిరెడ్డి భూదందా గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇలా వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతల భూకబ్జాల పర్వం మూడుపువ్వులు ఆరు కాయలుగా సాగింది. దీనికితోడు రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించి కొందరు వైసీపీ నేతలు భారీ మొత్తంలో ప్రభుత్వ సొమ్మును జేబుల్లో వేసుకున్నారు. కాకినాడ పోర్టు వేదికగా రేషన్ బియ్యాన్ని దేశం ఎల్లలు దాటించి వందల కోట్లను వైసీపీ నేతలు ఆర్జించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని రేషన్ బియ్యం దోపిడీ ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో ప్రస్తుతం పేర్ని నాని, ఆయన భార్యతోపాటు మరో నలుగురిపై కేసులు నమోదయ్యాయి. గోదాములోని రేషన్ బియ్యాన్ని కాకినాడ పోర్టుకు తరలించి సొమ్ము చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. ఈ క్రమంలో త్వరలోనే పేర్ని నానిని అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ఇదే క్రమంలో తాజాగా సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుటుంబం భూదందా వ్యవహారం సైతం వెలుగులోకి వచ్చింది. వైసీపీ హయాంలో సజ్జల రామకృష్ణారెడ్డి కబ్జాల పర్వం ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నది. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఏకంగా అటవీ భూమిని సజ్జల కబ్జా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వైసీపీ హయాంలో ప్రభుత్వ సలహాదారుగా, జగన్ కు రైట్ హ్యాండ్ గా సజ్జల ఉన్నారు. వైసీపీ ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ ఏపని జరగాలన్నా సజ్జల రామకృష్ణారెడ్డి ఓకే చెబితేనే ఫైలు ముందుకు కదిలేది. దీంతో అధికారాన్ని అడ్డుపెట్టుకొని సజ్జల భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సజ్జలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. తమ భూములను కబ్జా చేశారని కూటమి ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు సైతం అందాయి. దీంతో వాటిపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సజ్జల రామకృ ష్ణా రెడ్డి భారీ అవినీతి బాగోతం వెలుగులోకి వచ్చింది. సజ్జల బ్రదర్స్ ఏకంగా 42 ఎకరాల అటవీ భూమిని కబ్జా చేసినట్లు విమర్శలున్నాయి. అందులో పండ్లతోటలు, ఇతర పంటలు సాగు చేస్తున్నారు. అంతే కాక అటవీ భూముల్లో గెస్ట్ హౌస్‌లు, పనివారికోసం షెడ్లు కట్టించారు. అయితే, సజ్జల పేరు బయటకు రాకుండా ఆయన అండతో సోదరులు, కుటుంబ సభ్యులు అటవీ భూములను ఆక్రమించినట్లు సమాచారం. వారంతా సజ్జల బినామీలేనని ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వంలో సజ్జల సోదరులు కడప శివారు ప్రాంతంలో చేసిన అక్రమాలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెలుగులోకి వచ్చాయి.సీకేదిన్నె రెవెన్యూ పరిధిలోని పలు సర్వే నెంబర్లలో సజ్జల రామకృష్ణారెడ్డి సోదరుడు దివాకర్ రెడ్డి తనయుడు సందీప్ రెడ్డికి దాదాపు 130కిపైగా ఎకరాలు ఉన్నాయి. అయితే, సీకేదిన్నె రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 1629లో 11వేల 129 ఎకరాల అటవీ భూమి ఉంది. సజ్జల బ్రదర్స్ దీనికిలోని కొంత భూమిని ఆక్రమించేశారు. ఇక్కడ సజ్జల ఎస్టేట్‌కు సంబంధించి మొత్తం 206 ఎకరాల భూమి ఉంది. ఇందులో పట్టాభూమి 147 ఎకరాలుకాగా.. ప్రభుత్వం భూమి పదెకరాలు, డీకేటీ ఆరు ఎకరాలు, చుక్కల భూమి రెండెకరాలు ఉన్నాయి. ఈ సర్వే నెంబర్ లోని అటవీ భూమిలో 42 ఎకరాలను సజ్జల బ్రదర్స్ ఆక్రమించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రాంతంలోకి ఇతర వ్యక్తులకు అనుమతి ఉండదని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని సజ్జల రామకృష్ణారెడ్డి బినామీలతో అటవీ భూముల్లో ఓ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారని స్థానికులు పేర్కొంటున్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఇప్పటికీ ఆ భూములు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోనే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్యాక్రాంతమైన అటవీ భూములపై ఫోకస్ పెట్టగా సజ్జల బ్రదర్స్ కబ్జాల పర్వం వెలుగులోకి వచ్చింది. ఆ భూముల్లో అధికారులు సర్వే చేయిస్తున్నారు. సజ్జల పేరుపైనా అక్కడ భూములు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పూర్తి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. పక్కా ఆధారాలను సేకరించిన తరువాత సజ్జలను, ఆయన కుటుంబ సభ్యులను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతుంది. మొత్తానికి త్వరలోనే సజ్జల, ఆయన కుటుంబ సభ్యులు జైలు ఊచలు లెక్కపెట్టక తప్పదన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

# ఏపీలో రెట్టింపు సాయంకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్...



అమరావతి,తీరంలోకి వెళ్తేనే వారి పూట గడిచేది. తీరాన్ని నమ్ముకున్న కుటుంబాలు అవి. చేపలు పట్టడం, వాటిని విక్రయించడం ఇదే వారి ఉపాధి. సముద్రాన్ని నమ్ముకున్న ఆ కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. అదికూడ వారికి అందించే సాయాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం. అంతేకాకుండా రెట్టింపు సాయం అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఇంతకు ఏంటా సాయం తెలుసుకుందాం.ఏపీలోని తీరప్రాంతాల్లో ఎందరో మత్స్యకారులు చేపల వేటనే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. తీరంలో చేపల వేట అంటేనే, ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కోవాల్సిందే. చేపల వేటకు వెళ్లనిదే వారికి ముద్ద పోదు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. ప్రకాశం, నెల్లూరు, విశాఖ, కాకినాడ, గుంటూరు, కృష్ణా ఇలా పలు జిల్లాలలో మత్స్యకారులు ఉన్నారు. ప్రతిరోజూ వేటకు వెళ్ళడం, చేపలు పట్టడం, వాటిని విక్రయించడం వీరి దినచర్య. వీరు చేపల వేటకు విరామం ప్రకటిస్తే చాలు, వీరికి ఆర్థిక కష్టాలు వెంటాడుతాయి. అందుకే ప్రభుత్వం వీరికి సాయం అందిస్తుంది.సాధారణంగా తీరంలో ఫిషింగ్ హాలీడేని ప్రతి ఏడాది విధిస్తారు. ఆ సమయంలో తీరంలోని చేపల సంతానోత్పత్తి జరుగుతుంది. ఏప్రిల్ 14 నుండి జూన్ 14 వరకు ఫిషింగ్ హాలీడే ప్రకటిస్తారు. ఆసమయంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని ప్రభుత్వం ఆదేశిస్తుంది. 61 రోజులు వేటకు విరామం ప్రకటిస్తే, మత్స్యకారులకు ఆర్థిక కష్టాలు వెంటాడుతాయి. అందుకే ప్రభుత్వం వారికి ఫిషింగ్ హాలిడే సమయంలో ఆర్థిక సాయం అందిస్తుంది. గతంలో మత్స్యకారులకు ఫిషింగ్ హాలిడే సంధర్భంగా రూ. 10 వేలు సాయం అందేది. ఆ సాయం తమకు సరిపోవడం లేదని, రూ. 20 వేలు అందించాలని మత్స్యకారుల డిమాండ్. ఈ డిమాండ్ నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం ముందడుగు వేసింది. ఫిషింగ్ హాలిడే సమయంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని పెంచుతూ, ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి నుండి మత్స్యకారులకు అందించే సాయం రూ. 20 వేలు అందనుంది. ఈ మేరకు ఏపీ కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఎన్నాళ్ల నుండి వినిపిస్తున్న తమ డిమాండ్ ను ప్రభుత్వం నెరవేర్చడంపై మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులకు మత్స్యకారులు కృతజ్ఞతలు తెలిపారు.

# వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల రాజకీయం...




న్యూఢిల్లీ,అసెంబ్లీ ఎన్నికల వేళ.. దేశ రాజధాని దిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆమ్‌ఆద్మీపార్టీ, భాజపా పోటీపడి వినూత్న ప్రచారం చేస్తున్నాయి. ఒకరి లోపాలను మరొకరు ఎత్తిచూపుతూ, హామీల వర్షం కురిపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాజపా విడుదల చేసిన పోస్టర్‌కు ఆప్ తనదైనశైలిలో కౌంటర్ ఇచ్చింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్ ఒకే అడ్రస్‌లో వందల సంఖ్యలో బోగస్ ఓట్లు చేర్చారని భాజపా ఎక్స్ వేదికగా ఆరోపించింది. ఇంటి యజమానికి తెలియకుండా నకిలీ ఓటర్లను రిజిస్టర్ చేస్తున్నారని దుయ్యబట్టింది. ఇది కేజ్రీవాల్ కొత్త గేమ్ అంటూ తీవ్ర విమర్శలు చేసింది. ఆప్‌నకు నకిలీ ఓటర్లపై ప్రేమ అనే అర్థం వచ్చేలా ఒక పోస్టర్‌ను షేర్ చేసింది. దీనికి ఆప్ కౌంటర్ ఇచ్చింది. ఆ విమర్శను తిప్పి కొడుతూ 'గోట్' (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్) అంటూ కేజ్రీవాల్ ఉన్న ఒక పోస్టర్ వీడియోను పంచుకుంది. ఇదిలాఉంటే.. దిల్లీలో ఓటర్లకు భాజపా నగదు పంపిణీ చేస్తోందని ఆమ్‌ఆద్మీ పార్టీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈమేరకు అరవింద్ కేజ్రీవాల్ ఆరెస్సెస్ అధ్యక్షుడు మోహన్ భాగవత్‌కు లేఖ రాశారు. కమలం పార్టీ చేస్తున్న తప్పిదాలను ఆరెస్సెస్ ఆమోదిస్తుందా? అని అందులో ప్రశ్నించారు. ఈ లేఖపై భాజపా స్పందిస్తూ.. ఇలా మీడియా దృష్టిని ఆకర్షించడం కోసం ఆరెస్సెస్ అధ్యక్షుడికి లేఖ రాయడానికి బదులు ఆ సంస్థ నుంచి సేవా స్ఫూర్తిని నేర్చుకోవాలని కేజ్రీవాల్‌కు హితవు పలికింది. దేశ రాజకీయాల్లోనే ఆప్ అవిశ్వసనీయ పార్టీకి ఉదాహరణ అని, దీనిని ప్రజలు అర్థం చేసుకున్నారని భాజపా అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది ఎదురుదాడి చేశారు. అబద్ధాలు చెప్పడం మానుకోవడానికి నూతన సంవత్సరం రోజున కేజ్రీవాల్ తీర్మానించుకోవాలని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ కేజ్రీవాల్‌కు మరో లేఖ రాశారు.

# ఈ ప్రశ్నలకు సమాధానాలున్నాయా?..



హైదరాబాద్: ఎమ్మెల్సీ కవిత ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పిన తర్వాతే ధర్నా చేయాలంటూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. బీసీలకు న్యాయంగా అందాల్సిన నిధులు అందించకుండా నిట్టనిలువునా ముంచిందన్నారు. ఇప్పుడు అధికారం పోయిన తర్వాత బీసీలపై కపట ప్రేమ చూపుతూ కల్వకుంట్ల కుటుంబం వారిపై మొసలికన్నీరు కారుస్తోందని మహేష్ కుమార్ గౌడ్ దుయ్యబట్టారు"బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ మాత్రమే చేయగలదు. అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్‌కు బీసీలు గుర్తుకొచ్చారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసి వారి గొంతు కోసింది బీఆర్ఎస్. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న ఎమ్మెల్సీ కవిత దాన్ని పోగొట్టుకోవడంతో పాటు బీఆర్ఎస్‌లో ఆమెకు ప్రాధాన్యత తగ్గడంతో ఎటూ పాలుపోని ఆమె రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఇప్పుడు బీసీల పేరిట కపట నాటకం మొదలుపెట్టారు. అందులో భాగంగానే ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమం" అంటూ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు.కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నన్ను తెలంగాణ అధ్యక్షులుగా నియమించడమే. అంతేకాక రాష్ట్ర క్యాబినెట్‌లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదే. గత మీ ప్రభుత్వ హయాంలో మంత్రులుగా బీసీలకు ఎంత ప్రాధాన్యతనిచ్చారో బహిరంగ రహస్యమే. మీ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కిన మీరు ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది" అంటూ మహేష్ కుమార్‌గౌడ్ ఎద్దేవా చేశారు."కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లను 23 శాతం నుంచి 42 శాతానికి పెంచడం కోసం చర్యలు తీసుకొని, అందులో భాగంగా సమగ్ర కుటుంబ సర్వే చేపడుతున్నందుకు మీరు ధర్నా చేస్తున్నారా.?..బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ద్వారా పంచాయతీలు, మున్సిపాల్టీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు ప్రాతినిథ్యం లభించే అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా..?. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు చర్యలు చేపడుతున్నందుకు ధర్నా చేస్తున్నారా..?. స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ధారించడానికి గాను ప్రజా ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో కమిటీని నియమించినందుకు ధర్నా చేస్తున్నారా..?..జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగేందుకు రాష్ట్రంలో కులగణన చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా..?. గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమ బడ్జెట్‌ను 2971.32 కోట్ల రూపాయలకు పెంచినందుకు ధర్నా చేస్తున్నారా..?. కాంగ్రెస్ ప్రభుత్వం గీతన్నల ఆవేదనను గుర్తించి తాడి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా..?..గీతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు ధర్నా చేస్తున్నారా..?. బీసీ సామాజిక వర్గానికి సంబంధించి 10 సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా..?. ఎమ్బీసీ కార్పొరేషన్‌కు రూ.400 కోట్లు కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..?. మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల్లోని వివిధ విభాగాల్లో 5136 మంది ఉద్యోగులను నూతనంగా నియమించినందుకు ధర్నా చేస్తున్నారా..?. బీసీ హాస్టళ్లకు పక్కా భవనాల నిర్మాణాల్లో భాగంగా ఇప్పటికే 20 నిర్మాణాలకు కోసం 100 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..?..గురుకులాల్లో డైట్ కాస్మోటిక్ ఛార్జీలు 40 శాతానికి పెంచినందుకు ధర్నా చేస్తున్నారా..?. 28 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నూతనంగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నందుకు ధర్నా చేస్తున్నారా..?. బీసీ కార్పొరేషన్ కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 73 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా.?" అంటూ బీఆర్ఎస్ పార్టీకి మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నలు సంధించారు.

**భారతీయ జనతా పార్టీకి భారీ షాక్**

హైదరాబాద్ నిర్మల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ సీనియర్ నాయకులు పీవీ మహేశ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో మహేశ్ రెడ్డి గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా మహేశ్ రెడ్డికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నిర్మల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేశ్ రెడ్డి పేర్కొన్నారు.

# పెరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓట్లు



నిజామాబాద్,ఈ ఏడాది మార్చిలో నిర్వహించనున్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి 2019 ఎన్నికల్లో 1.96 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోగా.. ఈ సారి రెండు విడతల్లో 3,41,313 మంది ఎన్ రోల్ చేసుకున్నారు. వీరిలో 2,18,060 మంది మేల్ గ్రాడ్యుయేట్స్ ఉండగా, ఫిమేల్ గ్రాడ్యుయేట్లు 1,23,250 మంది, థర్డ్ జెండర్ గ్రాడ్యుయేట్లు ముగ్గురు ఉన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు 25,921 మంది నమోదు చేసుకున్నారు. వీరిలో పురుషులు 16,364 మంది, స్త్రీలు 9,557 మంది ఉన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6 వరకు అవకాశం కల్పించారు. డిసెంబర్ లో మరో చాన్స్ ఇచ్చారు. కొత్తగా ఏర్పడిన 15 జిల్లాల పరిధిలోని 271 మండలాల్లో ఎన్ రోల్ మెంట్ జరిగింది. ఎమ్మెల్సీ క్యాండిడేట్లుగా పోటీ చేయాలనుకుంటున్న వారు 'మిస్డ్ కాల్' క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రత్యేకంగా టీమ్?లు ఏర్పాటు చేసి.. గ్రాడ్యుయేట్ల నుంచి డిగ్రీ మెమో, ప్రొవిజనల్స్, ఓటరు ఐడీ సేకరించి ఆన్ లైన్ లో అప్లై చేయించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 1,62,464 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 46,409 ఓటర్లు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 67,738 మంది, ఉమ్మడి మెదక్ జిల్లాలో 64,702 మంది నమోదయ్యారు. కొత్త జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా 69,657 మంది ఓటర్లతో కొత్త కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో ఉంది. 2,420 మందితో జయంశంకర్ భూపాలపల్లి జిల్లా(కాటారం, మల్హార్ రావు, మహాదేవ్‌పూర్, పలిమెల, ముత్తారం మండలాలు) చివరి స్థానంలో ఉంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 25,921 మంది టీచర్లు అప్లై చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 4,020 మంది ఉండగా, నిజామాబాద్ జిల్లాలో 3,529 మంది, సిద్ధిపేట జిల్లాలో 3,052 మంది నమోదు చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అతి తక్కువగా 81 మంది నమోదు చేసుకున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com